జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 136 విశాఖపట్నం సోమవారం 08 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

# ఎపిలో ఎన్నికలు వేళ.. జగన్మోహానం!

అమరావతి: ఎన్నికల సైరన్ మోగటానికి ముందే.. ఏపీ సీఎం జగన్ ఎన్నికల శంఖారావం పూరించటమే కాదు.. ఆయుధ సామాగ్రినీ సర్వసన్నద్ధం చేస్తున్నారు. అంబుల పొదిలోని నవరత్నాలకూ సాన పట్టేస్తున్నారు. ఇప్పటికే నెలకు రూ. 3వేల పెన్షన్ స్కీమ్ను అమలుకు శ్రీకారం చుట్టారు. అవ్వాతాతల ముఖంలో ఆనందాన్ని వీక్షించారు. ఇక వచ్చే నెలలోనే ఎన్నికల భేరీ మోగుతుంది. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్ అమలులోకి వస్తుంది. ఈ లోపునే తాను ఇచ్చిన హామీలన్నింటినీ నూరుశాతం అమలు చేసి.. ప్రతిపక్షాల గుండెల్లో అలజడి రేపే వ్యూహాన్ని సంధిస్తున్నారు. ఇక ఎన్నికల్లో ప్రతిపక్షాలతో అమీతుమీకి సీఎం జగన్ సిద్ధపడుతున్నారు. ఆంధ్రప్రభ స్మార్ట్, విజయవాడ ప్రతినిధి ఎన్నికలు తరుముతున్న వేళ.. ఏపీ సీఎం జగన్ కీలక నిర్ణయాలకు ఎక్కడా తగ్గటం లేదు. ఇటు పార్టీ అభ్యర్థుల ఎంపిక కసరత్తులో కదం తొక్కుతూనే సంక్షేమ పథకాల అమలులోనూ శర వేగంగా అడుగులు వేస్తున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో.. వ్యూహాత్మకంగా ప్రతిపక్షాలను కంగుతినిపిస్తున్నారు. సుమారు కోటి పది లక్షల మంది మహిళలను ఆకట్టుకునే రెండు కీలక సంక్షేమ పథకాలకు నిధుల విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసారు. ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పెన్షన్ కానుకను నెలకు రూ 3 వేలకు





పెంచారు. సుమారు 67 లక్షల మందికి కొత్త పెన్షన్ అందుతోంది. సోమవారంతో ఈ పథకం ముగుస్తుంది. పెన్షన్ కానుక పథకానికి నెలకు రూ 1,950 కోట్లుఖర్చు చేస్తున్నారు.

ఇక, ఇదే నెలలో మరో ముఖ్యమైన పథకం అమలుకు ముహూర్తం ఖరారు చేసారు. పొదుపు సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా నాలుగో విడతకు ఈ నెల 23 నుంచి 31వరకు అమలు చేయాలని ముహూర్తం నిర్ణయించారు. మూడు విడతలుగా నిధులు విడుదల..వైఎస్సార్ ఆసరా తో ఇప్పటికే 78.94 మంది మహిళలకు రూ 19,195 కోట్లు అందించారు. మూడు విడతలుగా ఈ నిధులు విడుదల చేసారు. వైఎస్సార్ ఆసరా పథకం. ఈ ఒక్క ఆసరా పథకంతో మొత్తం రూ 25,570 కోట్ల మేర లబ్ది చేకూరుతుంది. మరో ప్రతిష్ఠాత్మక పథకం వైఎస్సార్ చేయూత అమలుకు తేదీ ఖరారు చేసారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో అట్టడుకు వర్గాలకు తోడుగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు45 ఏళ్ల పైపడిన మహిళలకు ఏడాదికి రూ. 18,750లు అందించారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద రూ 14,129 కోట్లు విడుదల చేసారు. 2639 లక్షల మంది మహిళలు ఈ పథకంలో లబ్ది పొందారు. చివరిగా ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు ఈ పథకాన్ని అమలు చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో అర్హత ఉండీ, ఏ కారణంతోనైనా సంక్షేమ ఫలాలు అందని లబ్దిదారులు ఉంటే, ప్రభుత్వం వారికీ అవకాశం కల్పిస్తోంది. ప్రతీ ఆరు నెలలకు లబ్ది పొందేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామనటమే కాదు, ఈ 55 మాసాల్లో సీఎం జగన్ ఇచ్చిన హామీల (మిగతా 2లో..)

# ఎపి 30 ఏళ్లు వెనక్కిపోయింది..

## పునర్నిర్మాణం చేయాలి... కదిలి రండి..: చంద్రబాబు



తిరువూరు: జగన్‌రెడ్డి రివర్స్ పాలనలో ఆంధ్రప్రదేశ్ 30 యేళ్లు వెనక్కిపోయిందని, హైదరాబాద్ వెలిగిపోతుంటే.. అమరావతి వెలవెలపోతోందని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుజాతి గ్లోబల్ నాయకులుగా ఎదిగేందుకు టీడీపీ ఉపయోగపడిందని అన్నారు. ఆదివారం తిరువూరులో జరుగుతున్న 'రా.. కదిలి రా' బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లిన కృష్ణా జిల్లా వాసులు ఉంటారని, అవకాశాలు అందిపుచ్చుకోవడంలో వాళ్ళు టాప్ అని, కృష్ణాజిల్లా వాసులు ప్రపంచమంతా విస్తరించారని కొనియాడారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్ష అని, 25 సంవత్సరాల క్రితం తాను పిల్లలకు ఇచ్చిన ఆయుధం ఐటి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తనను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచినప్పుడు ప్రపంచ మంతా సంఘీభావంగా నిలిచిందన్నారు. ఒకవక్క హైదరాబాద్ వెలిగిపోతుంటే సీఎం జగన్ చర్యల వల్ల అమరావతి వెలవెలబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రివర్స్ చర్యల వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. ప్రతి ఒక్కరూ 'రా కదలిరా' అంటూ నారా చంద్రబాబు తిరువూరు సభ వేదికగా పిలుపునిచ్చారు. అంతకుముందు తిరువూరు చేరుకున్న చంద్రబాబుకు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ–జనసేన నేతలు ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు, తెలంగాణ సరిహద్దు కావటంతో.. ఖమ్మం జిల్లా నుంచి టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలి వచ్చారు. జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, విజయవాడ, గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల నుంచి భారీగా వాహనాలతో నేతలు ప్రదర్శనగా సభాస్థలికి చేరుకున్నారు.

# 2024 - 2025 స్నేహ క్లబ్ నూతన కమిటీ నియామకం




విశాఖపట్నం (ప్రజాపాలన ప్రతినిధి) : గత కొన్నేళ్లుగా దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అత్యంత చేరువైన స్నేహ క్లబ్ నూతన కమిటీ 2024 - 2025 నియామకం ఆదివారం విశాఖపట్నం స్నేహ క్లబ్ ఆఫీస్ లో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఐ ఆర్ (ఎస్ వి ఆర్ ఎస్ )ఆధ్వర్యంలో జరిగింది. స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ గా కే వీ లు ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా %దీ%. అప్పారావు, ట్రెజరర్ గా ఏ. పున్నారావు నియమితులయ్యారు. వైస్ ప్రెసిడెంట్స్ గా మాటూరి శ్రీనివాసరావు, ఎన్ సంధ్య, డాక్టర్ అంబేద్కర్, అశోక్ ,జాయింట్ సెక్రటరీస్ గా జె సీ ప్రకాష్ మధుర, కే ప్రసాదరావు , ఈసీ మెంబర్లుగా టి వి శ్రయేశ్వర రావు,ఎస్ జార్జి విక్టర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన కమిటీ చైర్మన్ కటికల శివ భాగ్య రావు కి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక తమపై ఉంచిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా తమ విధులు నిర్వహిస్తామని , శక్తి వంచన లేకుండా మాకు ఇచ్చినటువంటి బాధ్యతలను నెరవేరుస్తూ పదవులకు వన్నెతెస్తామని ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా..

## 7 గ్యారంటీలతో ఎన్నికల శంఖారావం పూరిస్తామన్న కాంగ్రెస్

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ దూకుడు పెంచింది. వై నాట్ ఏపీ అనే నినాదంతో ముందుకు సాగేందుకు సిద్ధమైంది. కొత్త ఏడాది ఆంధ్రప్రదేశ్ రాజకీయం మారుతుందని ఆ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆరు గ్యారంటీలతో తెలంగాణలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్.. ఏపీలోనూ అలాంటి గ్యారంటీలను ప్రకటించేందుకు ప్లాన్ చేస్తోంది. షర్మిల చేరికతో లాభపడ్డామని.. గ్యారంటీలతో మరింత మైలేజీ వస్తోందని భావిస్తోంది. రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒకప్పుడు ఏపీలో ఓ వెలుగువెలిగిన కాంగ్రెస్.. అక్కడ పాతాళానికి పడిపోయిన పరిస్థితి. ఏపీలో కాంగ్రెస్ మళ్లీ కోలుకుంటుందా ? అనే సందేహాల వ్యక్తమవుతున్న వేళ వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం సంచలనంగా మారింది. షర్మిల రాకతో పరిస్థితి మారుతుందన్న ధీమా ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఏడాది ఏపీ రాజకీయాలు మారతాయని.. ఏపీలో తాము బలపడతామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం ఆ పార్టీ రోడ్ మ్యాప్ కూడా రెడీ చేసుకున్నట్టు కనిపిస్తోంది. ఏపీలో రాజకీయం మారుతోంది. మారుతున్న రాజకీయ పరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ఏపీకి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా



తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తోంది. ఏలూరులో జరిగిన సమాలోచన సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వడంతో పాటు విభజన హామీలు నెరవేరుస్తామని చెబుతున్న కాంగ్రెస్ నేతలు.. వీటితో పాటు ఏడు గ్యారంటీ హామీలను ప్రజల్లోకి తీసుకెళతామని చెబుతున్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ప్రకటించి విజయం సాధించామని.. తెలంగాణలో ఆరు గ్యారంటీ ద్వారా గెలుపు తమ సొంతమైందని కాంగ్రెస్ సీనియర్ నేత జేడీ శీలం చెప్పారు. అదే విధంగా ఏపీలో ఏడు గ్యారంటీలను ప్రకటిస్తామని తెలిపారు. షర్మిల చేరిక ద్వారా ఏపీలో తమ పార్టీ బలం పుంజుకుందని భావిస్తున్న కాంగ్రెస్ నేతలు.. రాబోయే రోజుల్లో పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని చెబుతున్నారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# విద్యార్థులు మంచి ప్రణాళికతో కష్టపడితే ఏదైనా సాధించవచ్చు

**ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడాలి కౌండిన్య ఎడ్యుకేషనల్ చైర్మన్ డాక్టర్ ఇ. వి నారాయణ**






గుంటూరు జిల్లా : నేటి విద్యార్థులకు మంచి సౌకర్యాలు, సదుపాయాలు లభ్యమవుతున్నాయని, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయని, విద్యార్థులు మంచి ప్రణాళికతో కష్టపడితే జీవితంలో ఏదైనా సాధించవచ్చునని ఎమ్మెల్సీ కె. ఎస్. లక్ష్మణరావు అన్నారు. ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా ,పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్యపురం లోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ స్కాలర్ షిప్స్ ప్రధానోత్సవ సభలో కె .ఎస్ .లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . సభకు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇ వి నారాయణ అధ్యక్షత వహించారు.కేఎస్ లక్ష్మణ్ రావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధ్యాపక ఉద్యమాలలో అత్యంత కీలకపాత్ర పోషించిన డాక్టర్ ఇ వి.నారాయణ ప్రిన్సిపల్ గా పదవీ విరమణ తర్వాత ఇంతటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో మంచి మార్పుకు విద్య ఒకటే మార్గమని దాని ద్వారానే దేనినైనా సాధించవచ్చునని విశ్వసించే ఆయన విద్యారంగంలో ఒక ఋషిగా గా మారారు అన్నారు. విద్య సమాజంలో మార్పుకు మూల ఆయుధమని, ఆ ఆయుధంతో కుటుంబ వరంగానే గాక సమాజాన్ని ఎంతో ప్రభావితం చేయవచ్చును అన్నారు. వ్యవస్థను పూర్తిగా మార్చవచ్చునన్నారు. స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులు చదువుకొని ఉన్నత పదవులు అందుకోవాలని లక్ష్మణరావు ఆకాంక్షించారు .సభలో పాల్గొన్న కమర్షియల్ టాక్స్ విశ్రాంత అదనపు కమిషనర్ వై సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు ఈ ఐఏఎస్ అకాడమీ భవనం ఎంతోమంది దాతల శ్రమ ,విరాళ ఫలితం అన్నారు. నేటి విద్యార్థులే... రేపటి దేశ భవిష్యత్తు అన్నారు .అన్ని సదుపాలను అందరికీ ప్రభుత్వం కల్పించలేదని, కౌండిన్య ఐఏఎస్ అకాడమి వంటి సంస్థలు భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థులు 5 విషయాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో విద్యావరంగా ,వృత్తిపరంగా, ఆర్థికపరంగా, వికాసంపరంగా, వితరణ పరంగా ఆలోచన విధానాన్ని మలుచుకోవాలన్నారు. ఈ ఐదు విషయాలపై దృష్టి సారిం చిన వారే ఉన్నత వ్యక్తిత్వంతో అత్యున్నత సమాజాన్ని నిర్మించగలరన్నారు. సభాధ్యక్షులు ఇవి నారాయణ మాట్లాడుతూ కేవలం ఇద్దరితో ప్రారంభమైన స్కాలర్ షిప్స్ నేటికీ 6000 మందికి ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. ఈరోజుకి ఇప్పటివరకు ఒక కోటి 90 లక్షల రూపాయలు స్కాలర్ షిప్ గా ఇవ్వటం జరుగుతుందని ,దీనికి మూలధనం రెండు కోట్లకు పైగా ఫిక్స్ డ్ డిపాజిట్ రూపంలో ఉందన్నారు .ఎంతోమంది దాతల సహకారంతోనే ఇవన్నీ సాధించగలగామన్నారు. చదువు మాత్రమే చాలదని భావించిన మేము విద్యార్థులు మంచి స్థితిలో స్థిరపడాలని లక్ష్యంతో పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ప్రారంభించామన్నారు. యువత ఈ సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ఇప్పటికే గ్రూపు 2 పరీక్షలకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. సభలో పాల్గొన్న టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ స్కాలర్ షిప్ ఇచ్చేది ఎంత అన్నది ముఖ్యం కాదని అందులో ప్రతిరూపి ఎంతో విలువైనది అన్నారు. ప్రతి పేదల పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమన్నారు .

సోషల్ మీడియా ,సెల్ ,టీవీ వంటి వాటికి సమయం వృధా చేసుకోకుండా మంచి లక్ష్యం వైపు దృష్టిసారించితే అద్భుత ఫలితాలను సాధించవచ్చునన్నారు. సభలో పాల్గొన్న హెల్త్ సెక్రటరీ డాక్టర్ మంజుల టాటా మాట్లాడుతూ ముగ్గురితో ప్రారంభమైన ఎడ్యుకేషన్ ట్రస్ట్ నేడు వేల మందికి స్కాలర్ షిప్స్ ఇచ్చే స్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు సకల సౌకర్యాలు కల్పించడం ముదావహ%శీ% అన్నారు. సభలో ప్రతిభ గల పేద విద్యార్థిని విద్యార్థులకు 600 మందికి పైగా స్కాలర్ షిప్స్ చెక్కులను అందజేశారు. సభలో అవినిగడ్డ ప్రగతి ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ ఎస్ పూర్ణచంద్రరావు, ప్రముఖ ఆడిటర్ నందూరి ఆనందకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ కే అశోక్ రావు ,పారిశ్రామికవేత్త ఆర్ ప్రసాద్ జడ్పిటిసి సభ్యులు ఆర్ కళ్యాణి తదితరులు మాట్లాడారు. తలుత అతిథులను వాకా రాంగోపాల్ గౌడ్ వేదిక మీదకు ఆహ్వానించగా, వడ్డేంగుంట సుబ్బారావు స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థిని విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జల్లెడ శ్రీనివాసరావు ,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు ,వీరంకి రంగారావు ,పీతా సుబ్బరామయ్య, చిలక చంద్రమౌళి ,బెల్లంకొండ సదాశివ గౌడ్ ,కారంకి లక్ష్మీనారాయణ ,డి సత్యనారాయణ, డాక్టర్ టి సేవ కుమార్ ,డాక్టర్ తాతా సాంబశివరావు,కొవ్వూరు నియోజకవర్గ గౌడ సంగం కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు,అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గౌడ జన సేవా సమితి ,కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎపిలో ఎన్నికలు వేళ.. జగన్మోహనం!

(మొదటి పేజీ తరువాయి)


మేరకు నవరత్నాల అమలుకు 4.10 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఇక ఈ సంక్షేమ ఫలాలను అమలు చేయాలా? అభివృద్ధి మంత్రం పాటించాలో? అర్థం కాక ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పోస్తున్నాయి. మళ్లీ జగన్ ప్రభుత్వం ఏర్పడక పోతే, ఈ సంక్షేమ పథకాలన్నింటీని ప్రతిపక్ష పార్టీలు గాలికి వదిలేస్తాయని, జగన్ లేకపోతే తమకు ఆసరా లేదని, భరోసా లేదని, మహిళలు, రైతులు ఆందోళన చెందే పరిస్థితి ఏపీలో కనిపిస్తోంది...ఈ సారి చేయూత పథకం అమలు సమయంలోనే లబ్ధిదారులకు సీఎం జగన్ లేఖను అందించనున్నారు. 67 లక్షల మంది అవ్వా తాతలకు పెన్షన్..ఈ రెండు నెలల కాలంలో పెన్షన్లతో 67 లక్షల మంది అవ్వా తాతలకు అందుతోంది. ఇక, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూతతో సుమారు కోటి 10 లక్షల మంది మహిళల ఖాతాల్లో వరుసగా నిధులు జమ చేస్తున్నాం. తాను అమలు చేసిన సంక్షేమం సామాజిక న్యాయం తనను గెలిపిస్తుంది అనే నమ్మకంతో జగన్ ఉన్నారు. ఫిబ్రవరిలో మేనిఫెస్టో రూపకల్పనతో పాటుగా ఇక ఎన్నికల ప్రచారం ప్రారంభించాలనేది సీఎం జగన్ వ్యూహంగా కనిపిస్తోంది.నూతన అభ్యర్దులు ప్రజల్లోనే ఉండాలని సూచిస్తున్నారు. దీంతోఏపీలో ఎన్నికలు హెూరా హెూరీగా జరుగుతాయా? ఏక పక్షంగా మారుతాయా? అనేదే రాజకీయ వర్గాల్లో మీమాంశ.

# మయన్మార్ శరణార్థులకు సాయం కొనసాగుతుంది : మిజోరాం



ఐజ్వాల్ : మయన్మార్ శరణార్థులకు కేంద్రం మద్దతుతో తమ ప్రభుత్వం సహాయన్ని కొనసాగిస్తుందని మిజోరాం ముఖ్యమంత్రి లాల్దుహెూమా ప్రకటించారు. మణిపూర్ నిర్వాసితులకు కూడా సాయం అందిస్తామని అన్నారు. శనివారం ఢిల్లీ నుండి తిరిగివచ్చిన అనంతరం మీడియాతో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. " మయన్మార్ జాతీయులకు కేంద్రం శరణార్థి హెూదా కల్పించకపోయినప్పటికీ, వారికి సహాయం అందించడంలో మాకు సహకరించేందుకు సిద్ధంగా ఉంది. అలాగే జాతి హింస కారణంగా తమ నివాసాలను విడిచిపెట్టిన మణిపూర్ ప్రజలకు కూడా కేంద్రం సహాయంతో ఆదుకుంటాం" అని అన్నారు. నివేదిక ప్రకారం.. స్వదేశంలో 2021లో సైనిక తిరుగుబాటు అనంతరం మయన్మార్ నుండి చిన్ కమ్యూనిటీకి చెందిన సుమారు 31,000 మంది మిజోరంలో ఉంటున్నట్లు అధికారిక సమాచారం. మణిపూర్ నుండి సుమారు 9,000 మంది కుకీలు మిజోరాంలో ఆశ్రయం పొందినట్లు తెలుస్తోంది.

# మట్టి గాజుల మురిపెం! సవ్వడి చేస్తున్న చేతులు



అతివల అందానికి మరింత సొగసు తెచ్చేవి గాజులు. చేతికి గాజులు, కాళ్ల గజ్జెల సవ్వడికి సంబురపడనోళ్లు ఉండరంటే అతిశయోక్తి కాదు. మరీ ముఖ్యంగా రంగురంగుల గాజుల వన్నెలు.. చిన్నెలతో మురిసిపోతుంటారు మగువలు. అందచందాలకే కాదు ఆరోగ్య పరిరక్షణలోనూ ఈ గాజులు కీలకంగా ఉంటాయని డాక్టర్లు కూడా చెబుతుంటారు. సంప్రదాయానికి తోడు.. వైద్య పరంగా ఇది నిరూపితమైంది. ఇక.. సంక్రాంతి శోభ వచ్చేసింది. తెలంగాణ వనితలు తమ చేతి గాజుల సవ్వడితో మురిసిపోయే రోజులివి. మరి గాజులంటే మగువలకు మక్కువెందుకు? చిన్న దెబ్బతో చిట్లిపోయే మట్టి గాజులంటే అంత ప్రేమెందుకు? ఈ ఆదివారం ప్రత్యేక కథనంలో చదివి తెలుసుకుందాం.

తెలంగాణలో ఈ సంస్కృతి, అసాధారణం. అపూర్వం. వర్ణనాతీతం. తన కడుపున పుట్టిన బిడ్డ శ్రేయస్సు, క్షేమం ప్రతీ తల్లికి ముఖ్యం. తన బిడ్డ చక్కగా ఎదగాలి. ఎల్లవేళలా చల్లగా ఉండాలి. ఎలాంటి కీడు దాపురించకూడదు. మారాజు యోగ్యతతో మనుగడ సాధించాలి. ఇందుకు మంచి మట్టి గాజులు ధరించాలి. అదీ సొంత డబ్బుతో కాదు. ఇద్దరు మగ బిడ్డల తల్లి నుంచి ఒకే ఒక కొడుకు, లేదా కూతురున్న తల్లి, నజరానా తీసుకోవాలి. ఆ డబ్బులతో గాజులు కొనాలి. తాను ధరించాలి. ఇలా గాజులు కొనుక్కోవటానికి డబ్బులు అడిగే తల్లికి తప్పని సరిగా.. ఆమె వారసత్వం కోసమే కాదు.. తన వారసత్వ క్షేమం కోసమూ మహిళామూర్తులు గాజుల మామూళ్లు ఇస్తారు. అంతే కాదు, ఉత్తరాయణ సంక్రమణ దశలో,, మకర సంక్రాంతి సందర్భంగా ఆ సూర్యభగవానుడిని ఆరాధిస్తారు. కృతజతలు తెలుపుతారు. ఇక మహావిష్ణువు, శ్రీ లక్ష్మీని పూజిస్తారు. అందరూ క్షేమంగా ఉండాలి. అందరిలో మేమూ ఉండాలనే నానుడి.. సంక్రాంతి సందర్భంగా తెలంగాణ మహిళల్లో విస్పష్టం.

గాజులంటే.. మట్టి గాజులేనమ్మా.. తెలంగాణ సంస్కృతిలో,, మహిళలు ప్రాణ సమానంగా గాజులను ఆరాధిస్తారు. డబ్బున్న మారాణులైతే వజ్రాల గాజలతో ఫోజిస్తారు. ఎన్నో రంగుల రంగుల గాజులు ధరించటానికే ఇష్టపడతారు. ధనవంతులు బంగారు గాజులు ధరించవచ్చు. కానీ ఎల్లవేళలా రంగు రంగుల గాజులకు ఇచ్చే విలువ, గౌరవం బంగారు గాజులకు దక్కదంటే ఆశ్చర్యపోనక్కరలేదు. మట్టి గాజులంటే ఆడబిడ్డలు అల్లాడిపోతుంటారు. . బీరువాలో ఎన్ని డిజైన్లలో గాజులు ఉన్నా.. మళ్లీ ఇంకో డజన్? గాజులు తీసుకుంమని మధ్యతరగతి మహిళ భావిస్తుంది. ప్రతి చీరకు కూడా మ్యాచింగ్? గాజులు కొంటుంది. కానీ మట్టి గాజులకే అపూర్వ గౌరవం లభిస్తుంది.

అలంకారమే కాదు.. ఆరోగ్యమూ,,, ఆడ పిల్లలచేతికి గాజులు ఖచ్చితంగా ఉండాలని పెద్దలు హుకూం జారీ చేస్తుంటారు. ఇది కేవలం సంప్రదాయం కాదు. కేవలం అందం కోసం అంతకంటే కాదు. ఆరోగ్య పరిరక్షణకూ గాజులే కీలకం. మహిళల చేతులకు గాజులు వల్ల మణికట్టు ప్రాంతంలో రక్త ప్రసరణలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ముఖ్యంగా గర్భిణీలు ఎక్కువ గాజులు ధరించాలంటారు. అందుకే దక్షిణ భారతదేశంలో స్త్రీ గర్భవతి కాగా.. పుట్టింటి కుటుంబం తమ బిడ్డ 'శ్రీమంతం'లో ఒకచేతికి 21 గాజులు, మరోచేతికి 22 గాజులు తొడుగుతారు. ఎందుకంటే చేతులకు గాజులతో రక్త ప్రసరణలో గాజుల శబ్దం కూడా భాగం పంచుకుంటుంది. కడుపులో బిడ్డ కూడా.. ఆ గాజుల గల గలకు చిందులేస్తుంది. ఆరోగ్యంగా ఉంటుంది. హార్మోన్ల అసమతుల్యత నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతే కాదు గర్భిణీల్లో ఒత్తిడి,అలసట, నొప్పులుతట్టుకునే సామర్థ్యంపెరుగుతుంది.శరీరంలోని అధిక వేడిని మట్టి గాజులు తగ్గించేందుకు సహాయ పడతాయి. వాతావరణం నుంచి స్వచ్ఛతను మట్టి గాజులు గ్రహిస్తాయి. గాజులు ధరించిన ప్రతి మహిళకు సహజ వాతావరణంలో శక్తిని ఇస్తుంది.

గాజులోళ్లు మాయమయ్యే..

చేతికి గాజులులేని ముత్తైదువను ఊహించగలమా? . చేతికి గాజులే గౌరవం. ముత్తైదువలోని ఐదు లక్షణాలలో గాజులు తప్పనిసరి. ఎక్కడ తిరునాల జరిగిన.. జాతర పోటెత్తిన అక్కడ గాజుల దుఖాణాల సందడి కనిపించాల్సిందే. గాజుల సవ్వడి వినాల్సిందే. ఒకప్పుడు గాజులమ్మే గాజులోళ్లు ఎప్పుడు వస్తారా? అని ఊళ్లోని మహిళలు ఎదురు చూసేశారు. ఈ గాజులోళు ఊరూర తిరుగుతూ, ఇంటింటికి వెళ్లి అక్కలు, చెల్లెమ్మల చేతికి గాజులు వేసేవారు. ఆ రోజుల్లో ఏ ఇంటిలో శుభకార్యం జరిగినా గాజులోళ్ళను పిలిపించుకుని, ఇంటిళ్ళిపాది ఆడోళ్లకు గాజులు వేయించుకుని, నమస్కరించి, తగిన రీతిలో సంభావన సమర్పించేవారు. ఆధునిక కాలంలో చోటు చేసుకున్న పెను మార్పులతో ఊరూర తిరిగే గాజులోళ్లు కనుమరుగైనా.. అతివల గాజుల వాడకంతగ్గలేదు. మారలేదు. ఫ్యాన్సీ దుఖాణాలు వచ్చాయి. ఒకటి రెండు గాజుల ఫ్యాషనొచ్చింది.

# యువత.. దేశ భవిత..

ఏ దేశానికైనా శక్తివంతమైన యువత పెట్టనికోట. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం మనది. మన దేశానికి ఇదే అతిపెద్ద వనరు. యువత బాగుంటే దేశం బాగుంటుంది. యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా యువతపైనే' అని స్వామి వివేకానంద అన్నట్లుగా సమాజ అభ్యుదయానికి యువత సంకల్పం తీసుకోవాలి. ఈ నెల 12 "జాతీయ యువజన దినోత్సవం" సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.

మానవ సమాజం నిరంతరం ప్రవహించే జీవనది. ఆదిమవ్యవస్థ నుంచి ఆధునిక సోషలిస్టు సమాజం వరకూ వివిధ దశలుగా సాగుతూనే వుంది. వ్యక్తులు వస్తుంటారు.. పోతుంటారు. కానీ, మానవుడు కొనసాగుతూనే వుంటాడు. మానవజాతికి సుదీర్ఘ చరిత్ర వుంది. పుట్టింది మొదలు చనిపోయే వరకూ మనిషి నిరంతరం పరిణామం చెందుతూనే వుంటాడు. ఒక తరానికి ఇంకొక తరానికి మధ్య మార్పు జరుగుతూ వుంటుంది. ముందు తరాలకన్నా తర్వాతి తరాలు మరొక అడుగు ముందుకేస్తుంటాయి. ఈ క్రమంలో పాత విలువలు, సాంప్రదాయాలను దాటుకొని, కొత్తదనం వైపు యువత పరుగులు పెడుతుంది. ఈ మార్పు కాలప్రవాహంలో ఒక భాగం. ఏ విలువా స్థిరంగా పాతుకొని వుండదు. అయితే, ఈ మార్పును అర్థం చేసుకోవడానికి చారిత్రక పరిశీలన, శాస్త్రీయ దృష్టి, సామాజిక దృక్పథం అవసరం. సామాజిక శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం మనిషి జీవితం ఐదు దశలుగా సాగుతుంది. ఆ ఐదు దశల్లో అంత్యంత విలువైనది యవ్వనదశ. 15-35 ఏళ్ల మధ్య వయస్సుగల వారిని యువజనులుగా పరిగణిస్తారు. ఇది చురుగ్గా, సృజనాత్మకంగా వుండే దశ. వర్గ, వర్ణ, లింగ భేదం లేకుండా, పేదలు, ధనవంతులన్న తేడా లేకుండా వీరందరూ ఒక సాంఘిక సమూహం. ఇంటిలోనైనా, వీధిలోనైనా ఉరకలెత్తే సమూహం యువతరం. సందడికైనా, సాహసానికైనా ముందు నిలిచే సందోహం యువతరం. వాహనానికి ఇంధనం ఎలాగో దేశానికి యువతరం అలాగ. దేహానికి రుధిరం ఎలాగో సమాజానికి నవతరం అలాగ. ఎక్కడైనా, ఎప్పుడైనా దేన్నయినా శోధించి.. సాధించి, అధిగమించి.. అధిరోహించి విజయ పతాకాన్ని ఎగరేయడం యువతరానికి సహజ సిద్ధంగానే సమకూరే విద్య. దానికి సరైన నైపుణ్యమూ, సహకారమూ, లక్ష్యమూ జోడించగలిగితే- ఆ విజయాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. అదేసమయంలో అలా 'పట్టించుకోనివ్వని' విధంగా ఎన్నో ప్రతికూల ప్రభావాలూ స్వారీ చేస్తుంటాయి. 'ఇవాల్టి యువతను బట్టే.. రేపటి భవిష్యత్తు ఉంటుంది' అంటారు విల్లీ స్టార్గెల్. 'నేటి బాలలే రేపటి పౌరులు'గా, దేశభవితకు పునాదిరాళ్ళుగా ఎదగాలంటే ఎలాంటి యువతరం ఈ దేశానికి అవసరం? నేటి యువతరం ఎలా ఎదుగుతోంది? అన్నది పరిశీలించాల్సిన అవసరం వుంది.

మనం ఎక్కడున్నాం.. అంటే?..

చరిత్రలో అయినా, సమాజంలోనైనా యువత పాత్ర ఎంతో కీలకం. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు ఫలవంతం అవ్వాలన్నా వారి క్రియాశీలత ప్రధానం. అందుకనే వందేళ్ల క్రితం వివేకానందుడు ప్రత్యేకించి యువతరాన్ని మేల్కొలిపే ఉద్యమం చేపట్టాడు. యువతరం పూనుకుంటే దేశాన్ని ముందుకు నడిపించవొచ్చని స్పష్టం చేశాడు. 'ప్రశ్న ఆయుధం కావాలి. ప్రతి దానికీ తలూపటం కాదు, తర్కించాలి. హేతుబద్ధంగా లేని దేనినీ నమ్మక్కర్లేదు' అని చాటిచెప్పాడు. కానీ, ఇన్నేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూస్తే.. మనం ఎక్కడ ఉన్నాం?

ప్రపంచ దేశాలన్నింటి కన్నా అత్యధిక యువ జనాభా వున్న దేశం భారత్. ప్రపంచంలో 180 కోట్ల యువజనులు ఉంటే- అందులో 28 శాతం మన యువతే! మన దేశంలో ఇప్పుడు సగటు వయసు 29 ఏళ్లు. అంటే భారత్ నవనవలాడుతున్న ఒక యువజన దేశం. మరి వుండాల్సినంత ఉత్తేజంతో.. ఉత్సాహాలతో మన యువతరం ఉందా? అంటే ప్రశ్నార్థకమే. అధికారిక లెక్క ప్రకారం- దేశంలోని 30 శాతం మంది యువతకు ఉద్యోగం కానీ, ఉపాధి కానీ లేదు. ఈ విషయంలో మనం శ్రీలంక, నేపాల్ కన్నా వెనకబడి వున్నాం. సంఖ్య రీత్యా ప్రపంచ జనాభాలో రెండోస్థానంలో వున్న మనం.. ఆ యువశక్తిని పనికి ఉపయోగించుకోవటంలో 103వ స్థానం. యువతరం అంటే కేవలం ఓట్లు కాదు, వనరులు కూడా. ఫలితమూ, ప్రయోజనమూ, ఉత్పాదకత ఉన్న రంగాల్లో యువత నిమగమై ఉండాలన్న మన స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి.. ఆచరణలో అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. చదువులు, సాంకేతికత పెరిగేకొద్దీ ఉత్పాదక రంగాల్లో యువత భాగస్వాములు కావాలి. కానీ, నేడు అందుకు భిన్నమైన దృశ్యం కనిపిస్తోంది. సాంకేతిక విప్లవాన్ని వినియోగించుకొని అజ్ఞానపు సామ్రాజ్యం పెచ్చరిల్లుతోంది. 'ఎల్ల లోకము ఒక్క ఇల్లై..' విలసిల్లాలని అభిలషించిన గురజాడ వంటి మహాకవుల మాట ఇప్పుడు.. కుల, మత, ప్రాంత విభేదాల దొంతర్ల మోతలో పొల్లుపోతోంది. యువశక్తి దేశ సర్వతోముఖాభివృద్ధికి, శాస్త్రీయ పురోగమనానికి, సమభావన, సౌభ్రాతృత్వం విలసిల్లే దిశగా దోహదపడాలి. 'ఓ తరం గొప్పదవుతుంది. అది మీ తరమే కావొచ్చు. మీ గొప్పదనాన్ని వికసింపనివ్వండి' అంటారు నెల్సన్ మండేలా. నవీన పథంలోకి దేశాన్ని మళ్లించటానికి ఉపయోగపడాలి. అది ఈ తరమే కావొచ్చు.



బాపట్ల జిల్లా కలెక్టర్ ని కలిసి ఉద్యోగుల సమస్యలు పై మెమోరాండం ఇచ్చారు. కలెక్టర్ ని కలసిన వారిలోఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు, మార్క్, విఆర్వో ప్రభాకర్ జడ బాబురావుజిల్లా ప్రధాన కార్యదర్శి రాజపాల్శ్రీలక్ష్మి, ఉద్యగులో పాల్గొన్నారు.నక్కా కాంతారావుజిల్లా అధ్యక్షులుఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా

## పుస్తక మహోత్సవం ముగింపు సందర్భంగా స్నేహ గ్రూపు ఏర్పాటు చేసిన 58వ స్థాల్ను సందర్శించిన బుర్ర గోవర్ధన్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పుస్తక మహోత్సవము ముగింపు సందర్భంగా ,స్నేహ గ్రూపు ఏర్పాటు చేసిన 58వ స్థాల్ను ప్రముఖ బహుజన సాహిత్య వేత్త, రచయిత బుర్ర గోవర్ధన్ సందర్శించి ,నేటి సమాజంలో బహుజన సాహిత్యం అవసరత ఉన్నదని, ప్రధానంగా యువత బహుజన సాహిత్యం పై అవగాహన పొంది, బహుజన నాయకుల రచించిన పుస్తకాలను చదివి మహనీయుల త్యాగాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరినారు. ఈ సందర్భంగా వారు స్టాల్ నందలి కొన్ని బహుజన పుస్తకాలను తీసుకొనుట జరిగినది. కార్యక్రమంలో మాజీ మండల విద్యాశాఖ అధికారి %ూ%. విజయభాస్కర్ రెడ్డి, విజయవాడ పట్టణంలోని బహుజన రచయితలు పాల్గొన్నారు. కర్లపాలెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మాస్టర్ కి టీవీ బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు రచయిత ఎర్ర సత్యనారాయణ పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులతో ముగిసిన చర్చలు..



అమరావతి: మున్సిపల్ కార్మికులతో ఏపీ ప్రభుత్వం చర్చలు ముగిశాయి. చర్చల అనంతరం అటు ప్రభుత్వం.. ఇటు కార్మిక సంఘాలు ఎవరి వాదన వారే వినిపించారు. కార్మికుల డిమాండ్లను అన్నింటినీ అంగీకరించామన్నారు మంత్రి బొత్స సత్యనారా యణ. అటు కార్మిక సంఘాలు మాత్రం తమ డిమాండ్లను ప్రభుత్వం సంపూర్ణంగా అంగీకరించలేదని ట్విస్ట్ ఇచ్చారు. డిమాండ్ల సాధన కోసం 12 రోజులుగా మున్సిపల్ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికే వారితో ప్రభుత్వం రెండు సార్లు చర్చలు జరిపింది ఇవాళ మరోసారి వారిని చర్చలకు పిలిచింది. డి మాండ్లను మంత్రులు, అధి కారులు సావధానంగా విన్నా రు. ప్రధానంగా జీతాల పెం పు, అలవెన్స్, బోనస్లపై కార్మికులు పట్టుబట్టారు. వీటి న్నింటికి అంగీకరించామ న్నారు మంత్రి బొత్స సత్యనారా యణ. అటు కార్మిక సంఘాలు మాత్రం తమ డిమాండ్లను విన్నారే తప్ప.. స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. రెండేళ్ళుగా కాలయాపన చేసి.. ఇప్పుడు అంతంతమాత్రమే జీతాలు పెంచితే ఎలా అని ప్రశ్నించారు. చర్చలు ముగిశాయి. కానీ ఎవరి వాదన వారే వినిపించారు. ఫైనల్గా కార్మిక సంఘాలు మాత్రం సమ్మె విషయంలో వెనక్కి తగ్గేది లేదని క్లారిటీ ఇచ్చారు. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికుల సమ్మె 12వ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్లను పరిష్కరించేవరకూ సమ్మె విరమించబోమని కార్మికులు స్పష్టం చేశారు. ప్రతి పట్టణ కేంద్రంలోనూ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. నిరసనల్లో భాగంగా కడప నగరంలోని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు గుండు కొట్టించుకుని, పంగనామాలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.


CHANGE OF NAME

I, **Yelugubanti Veera Venkata Sandeep Kumar**, R/o D.No.9-1, Gokavaram (V&MDL), E.G District, hereby state that my Father's name is in my SSC Certificate was recorded as DURGA PRASAD and in Adhaar Card & Bank A/c it was recorded as KANAKA DURGA RAO. Now his name is changed to KANAKA DURGA RAO for all purposes


## కోడిపందాలు పేకాట మట్కా నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 7: జూదం అనే వ్యసనం జీవితాలను నాశనం చేస్తుంది.సంఘ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించంజిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం, మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందాలు కాని వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాల జీవనవిధానం అస్తవ్యస్తం అయ్యే అవకాశం ఉ ందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి చిన్నచిన్న దొంగతనాలు చేయటానికి సైతం వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి లేదా డయల్ 100, 112 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు.

## క్రీడా స్ఫూర్తితో మంచి ఆరోగ్యం



ప్రజాపాలన ప్రతినిధి కడప జిల్లా: కడప జిల్లా కడప పట్టణం నందు బాలవస్వం పిల్లల ప్రథమ పండుగను ముగించుకొని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సమగ్ర శిశు ప్రాజెక్ట్ అధికారి అమ్మవరం ప్రభాకర్ రెడ్డి మరియు రెండు జిల్లాలఎస్సీ కార్పొరేషన్ వెంకటసుబ్బయ్య పాల్గొని రాయలసీమకు జీవం పోసే జానపద గేయాలను స్మరించుకుంటూ ఆడుదాం ఆంధ్ర అనే ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా వీళ్ళు పాల్గొన్నారు యువకులకు మరియు ప్రజలకు ఉత్తేజపరంగా ఉండే జానపద గేయాలను ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని వారిలో ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడానికి అందులో భాగంగానే అందరూ కూడా మంచి ఆరోగ్యంగా ఉండాలని అనే నైపుణ్యముతో ఈ కార్యక్రమం నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం లో ఉండే అధికారులు మరియు ఉస్తావంతులు యువకులు అనేక విధాలుగా సంబరాలు చేసుకోవడం జరిగింది ఇందులో భాగంగా కడప జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ నగర్ స్కూల్ విద్యార్థుల చేత చెక్కభజనతో ప్రత్యేక ఆదర్శంగా నిలిచారు ఈ భజన సంబంధించిన గురువు మరియు స్కూల్ పి ఈ టి గురువులు మున్నెల్లి గురు ప్రసాద్ కడప జిల్లాలోని కళా రంగంలో మొదటి బహుమతి సంపాదించడం చాలా సంతోషకరం ఇలాంటివారు మా స్కూల్ నందు పనిచేయడం మేమెంతో సంతోషముతో ఆనందంతో కడప జిల్లాలో ఆడుదాం ఆంధ్ర అనే ప్రోగ్రాంలోమా స్కూల్ ప్రథమ బహుమతి రావడం వల్ల మున్నెల్లి గురు ప్రసాద్ వారికి మా స్కూల్ తరపున మరియు కడప జిల్లాలో ఉండే అధికారులు తరపున భారీగా సన్మానం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జి గోపాల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సి ఓబుల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి లక్ష్మి రాజ్ మహేష్ బాబు మేరీ సునీత మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు ఇలాంటి గాంధీనగర్ స్కూలుకు అవార్డు రావడం వల్ల ఎంతో ఆనందకరమైన విషయం అని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి పల్లెకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలి



కంచికచర్ల జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి గ్రామం లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు భారతి ప్రవీణ్ ప వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధాన మంత్రి సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రతి పల్లె గ్రామం లో చిట్టచివరి లబ్ధిదారుల వరకు పథకాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో సంకల్పించారని అందరూ ప థకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారులబ్ధి దారులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు ఏర్పాటు చేసిన వివిధ డిపార్ట్మెంట్స్ ఏవైతే సెంట్రల్ పథకాలు ఉన్నాయో వాటన్నింటిలోనూ ప్రతి స్టాల్ ను పరిశీలిం చి ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారు అని ఆమె అ డిగారుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు. కలెక్టర్ గవర్నమెంట్ అధికారులు భారతీయ జనతా పార్టీ. జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్. ప్రధాన కార్యదర్శి బోగవల్లి శ్రీధర్. కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. బండారు కేదార్నాథ్ శర్మ. మండల అధ్యక్షుడు ఊటు కూరు మనోజ్. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మీ రయ్య. భారతీయ జనతా పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 2 కాపీలను ఐ.ఎఫ్.టీ.యు ఆధ్వర్యంలో దగ్ధం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అంగన్వాడి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఎస్మా ప్రయోగిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 2 కాపీలను ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో ఆదివారం జి.ఎస్.రాజు రోడ్డు జగజ్జీవన్ రావు సెంటర్లో లో జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. రామకృష్ణ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఎస్మాను ప్రయోగిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 2 ను జారీ చేయడం దురదృష్టకరం అన్నారు. తక్షణమే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. మూడు సార్లు చర్చలకు పిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యొక్క డిమాండ్లను పరిష్కరించకుండా అత్యవసర సర్వీసుల కింద ఎస్మాను ఉపయోగించి కార్మిక ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రజాస్వామికంగా ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు తక్షణమే జీవో నెంబర్ రెండు ఉపసంహరించుకోవాలని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రామచంద్ర రావు, ఎస్ .నాని, శ్రీను, లెనిన్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన శ్రీరాంచిన్నబాబు



జగ్గయ్యపేట జనవరి 7 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో ఆర్టీసీ డిపో గ్రౌండ్లో నియోజకవర్గ స్థాయి నూకల ర వి మెమోరియల్ క్రికెట్ కమిటీ సభ్యులు ఏర్పాటు చే సిన టోర్నమెంట్ ను తెదేపా నేతలతో కలిసి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ స భ్యులు శ్రీరాం చిన్నబాబు లాంఛనంగా ప్రారంభించి కాసేపు క్రికెట్ ఆడి సందడి చేశారు ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు

## చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



తిరువూరు జనవరి 7 ప్రజాపాలన ప్రతినిధితిరు వూరు భారీ బహిరంగ సభలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,అధినేత మాన్య నారా చంద్ర బాబు నాయుడుని తెదేపా నేతల బృందంతో కలిసి మర్యా దపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గద్దె అ నురాధ ఆచంట సునీత తదితరులు

## అనుమానాస్పదంగా మహిళా మృతి

కారంపూడి... జనవరి07...ప్రజాపాలన... ప్రతినిధి : పట్టణంలోని కారంపూడి తండా కు చెందిన రామావత్ దేవి బాయ్ మిర్చి పొలంలో అనుమానస్పదిగా మృతి చెందింది వివరాల్లోకి వెళితే భార్య భర్తలు బర్మా నాయక్ దేవి భాయ్ గత రాత్రి మిర్చి కల్లానుకు కాపలాగా వెళ్లారు. భార్య భర్తలు వారిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదు గానీ భార్య మృతి చెందింది. మృతురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం భర్త బర్మా నాయక్ హతమార్చినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలు దేవి భాయ్ కి ఒక అమ్మాయి ఇద్దరు అబ్బాయిలు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

## ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు జనవరి 7 ప్రజాపాలన ప్రతినిధిపెను గంచిప్రోలు ఎస్ .అర్ ఫంక్షన్ హాల్ నందు ముదిరాజ్ క్యాలెండర్ 2024 ఆవిష్కరణ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనస భ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న ముదిరాజులకు ప్రభుత్వం అండగా ఉం టుందని వారి సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. మత్స్యకార భరోసా ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 10,000 అందజేశామన్నారు. జగ్గయ్యపేటలో ముది రాజుల భవన్ ఏర్పాటుకు తన వంతు సహాయ సహ కారాలు అందించానని గుర్తుచేశారు. అలాగే గండ్రా యి గ్రామంలో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మత్స్యకారులు బైక్ లు కావాలని కోరగా అవి కూడా అందిస్తామన్నారు. అలాగే పోచంపల్లి గ్రామా లలో ముదిరాజ్ భవన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముదిరా జ్ సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



ప్రజాపాలన ప్రతినిధి పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ రంగంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారు నిర్వహించిన నాలుగు మండలాలకు జవహర్ నవోదయ మోడల్ టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియం విభాగంలో ప్రభుత్వ పాఠశాల కాశినాయన మండలం మూలపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థి షేక్ ఇనియాజ్ ప్రథమ స్థానం అలాగే పిట్టుగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థి మహేంద్ర కూడా ప్రథమ స్థానం సంపాదించారు వీరికి ధర్మస్థలం రావడం వల్ల వారి యొక్క గురువులు చంద్రశేఖర్ భవాని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాశి నాయన పోరుమామిళ్ల కలసపాడు బి కోడూర్ మండల విద్యాశాఖ అధికారులు మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు రాష్ట్ర కౌన్సిలర్లు మండల నాయకులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 08, జనవరి 2024

### అంగన్‌వాడీలపై 'ఎస్మా' అప్రజాస్వామికం

పాలకులందరూ ఒక చెట్టు కర్రలే. ఆ కర్రలతో వాయించడమే వారికి తెలిసిన విద్య. కాకపోతే ఒకొకసారి సన్నాయి వాయించి, అసలు సమయం వచ్చినప్పుడు ప్రజల వీపులు వాయిస్తారు. అన్ని ముసుగులు ఉద్యమాల కాలంలోనే తొలగిపోతాయి. బాంధవుళ్లు అన్న నోళ్ళే ఒళ్ళు బలిసిందా అని ఛీంకరిస్తారు. సమ్మెలు ఆపుతారా, అణచివేయమంటారా అని గాండ్రిస్తారు. ఉడత ఊపులకే ఉద్యమాలు భయపడితే ఈ మాత్రం స్వేచ్ఛ, ఈ మాత్రం హక్కులు శ్రమజీవులకు దక్కేవి కాదన్నది చరిత్ర చెబుతున్న సత్యం.ఇందిరమ్మ కాలం నాటి 'ఎస్మా' చట్టం ఈ అన్న రాజ్యంలో మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. దేశ చరిత్రలో అత్యంత భయానక చీకటి రోజులుగా నిలవడానికి కారణమై, చెత్తబుట్టలో మూలుగుతున్న 'ఎస్మా' చట్టాన్ని ముఖ్యమంత్రి మరోసారి బూజుదులిపి అంగన్‌వాడీలపై ప్రయోగించి నాటి రోత చరితకు వారసుడుగా నిలవదలిచారా! 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై 'ఎస్మా' (అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం) ఆయుధాన్ని జీవో నెంబర్ 2 ద్వారా ఉపయోగించడం ఎవరిని సంతృప్తి పరచడానికి? ఏం సాధించడానికి? బ్రహ్మాస్త్రం ఉందో లేదో తెలియదు, ఒకవైళ ఉంటే పిచుకుల మీద ప్రయోగిస్తే ఏం జరుగుతుందో కూడా మనకు తెలియదు. కాని బలమైన సర్పం చలి చీమల చేత చిక్కి చావడం మాత్రం నిత్య అనుభవమే. పాలకుల అణచివేత ఉన్నచోటల్లా ఉద్యమ కెరటాలు లేస్తూనే ఉంటాయి. ఇది చరిత్ర నేర్పుతున్న సత్యం. అధికార మదాంధకారంలో విర్రవీగిన నేతలకు చరిత్రలో ఏ గతి పట్టిందో ఎస్మా పాలకులు గుర్తుంచుకోవాలి.కనీస వేతనం ఇవ్వండి, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించండి అని ఇన్నేళ్ళుగా అంగన్‌వాడీలు అడుగుతుంటే%ా%'మీ సేవ స్వచ్ఛందం' అని చెప్పిన పాలకులకు 25 రోజుల సమ్మె తర్వాత వీరి సేవ అత్యవసరం అని గుర్తుకు వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు కాని స్వచ్ఛంద సేవకులమైన మా మీద ఎస్మా ఎలా ప్రయోగిస్తారు అని అంగన్‌వాడీ కార్మికులు అడుగుతున్న ప్రశ్నకు ఇప్పుడు పాలకులు జవాబు చెప్పాలి. తనను అన్యాయంగా, అక్రమంగా జైల్లో పెట్టారని సానుభూతి పవనాల కోసం నిత్యం పరితపించే ముఖ్యమంత్రి నేడు అంగన్‌వాడీల మీద ఎస్మా పెట్టడం ఏం న్యాయమో, ఏం సక్రమమో ఆంధ్ర ప్రజలకు చెప్పాలి. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపయోగించిన రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను నిషేధించడంతో పాటు వారి వేతనాలకు కోత కోసింది.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు చెప్పింది. అంగన్‌వాడీల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్ల లాంటి మధ్యవర్తులు ఎవరూ లేరు. ప్రభుత్వమే నియమిస్తుంది. ప్రభుత్వమే పని చేయించు కుంటుంది. అందువల్ల సుప్రీంకోర్టు తీర్పు వీరికి వర్తిస్తుంది. దీని ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివరన ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డి.ఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ. 26 వేలు ఇవ్వాలి. వాస్తవంగా కార్మికులకు పి.ఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవి ఏవీ అంగన్‌వాడీలకు అమలు కావడంలేదు. అయినా నేడు అంగన్‌వాడీలు అడుగుతున్నదేమిటి? తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని. ఇలా ఇస్తామని ఎవరు చెప్పారు? స్వయానా నేటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు పూర్తయింది. ప్రస్తుతం తెలంగాణలో ఇస్తున్న వేతనాల కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వమని వారు అడుగుతున్నారు. అలా కాదు. మేము అధికారంలోకి వచ్చిన నాటికి ఎంత వేతనం ఉంటే దానిపై వెయ్యి ఇస్తామన్నామని మంత్రి గారు సెలవిస్తున్నారు. అలాగేకాని, మీరు అధికారంలోకి వచ్చిన నాడు సరుకుల ధరలు, ఇంటి బాడుగలు, బస్సు చార్జీలు, పిల్లల చదువుల ఫీజులు, ఆసుపత్రుల వైద్యం ఫీజులు ఎంత ఉంటే అంతకే ఇవ్వండి. వేతనం పెంచమని మేము అడగమని అంగన్‌వాడీలు అంటున్నారు. ఇప్పుడు చెప్పండి మాట తప్పింది ఎవరు? మడమ తిప్పింది ఎవరు? ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు అమలు చేయమని అడిగినాచట్టబద్ధంగా, అత్యంత ప్రజాస్వామిక పద్ధతుల్లో విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా చలించక, అనివార్యంగా సమ్మె చేసే పరిస్థితులను సృష్టించిన పాలకులు నేడు అంగన్‌వాడీలను నేరస్థులుగా చూస్తారా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీల ఉద్యమాలను బలపరచిన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అణచివేయాలని చూడడం పాలకుల ద్వంద్వనీతికి నిదర్శనం. 'ఎస్మా' అనేది భారత పార్లమెంట్ చట్టం. అత్యవసర సేవలకు అంతరాయం కలుగకుండా కేంద్రం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సందర్భాల్లో అమలు చేయడానికి రూపొందించుకున్న చట్టం ఇది. పేరుకు ఏం చెప్పినా సమ్మెలను, కార్మిక ఉద్యమాలను అణచివేయడానికి పాలకులు తయారు చేసుకున్న అస్త్రం ఇది. 1968లో రూపొందించబడిన ఈ చట్టం 1971, 1981, 1985, 1990, 2013లలో పలు మార్పులు చేయబడింది. ఈ చట్టం ప్రకారం నిర్దేశించన రంగం లేదా ప్రాంతంలో కనీసం ఆరు నెలల పాటు సమ్మెలు చేయడానికి వీలుండదు. ఒకవేళ సమ్మె చేస్తే వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు. సమ్మెలో పాల్గొంటున్న వారితో పాటు, వారిని ప్రోత్సహించారనే పేరుతో ఎవరినైనా నిర్బంధించవచ్చు. తనకు దేశంలో ఎదురు లేదని భావించిన ఇందిరా గాంధీ సర్కారు 1971లో ఈ చట్టాన్ని ఉపయోగించి 16 సంస్థల్లో కార్మికుల సమ్మెలను నిషేధించింది. రైల్వే కార్మికులపై ఎస్మా, నాసా చట్టాలను ప్రయోగించి వారి సమ్మెను క్రూరంగా అణచివేయాలని చూసింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరగడంతో దేశం మొత్తం ఎమర్జెన్సీని విధించింది. నియంతగా వ్యవహరించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీనే కాదు, ఆమె కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆనాడు పోరాడిన కార్మికులు కోల్పోయిన హక్కులను, ఉద్యోగాలను తిరిగి సాధించుకొని చరిత్రలో నిలిచిపోయారు. మన రాష్ట్రంలో కూడా విద్యుత్, ఆర్టీసీ కార్మికులు సమ్మెలు చేసిన సమయంలో నాటి ప్రభుత్వం ఈ ఎస్మాను ప్రయోగించింది. పోలీసుల ద్వారా సమ్మె శిబిరాలను తొలగించింది. ప్రదర్శనలను నిషేధించింది. చివరకు కార్మిక ఉద్యమానికి తలొంచి చర్చలు జరిపి ఆయా రంగాల కార్మికుల డిమాండ్లను పరిష్కరించాల్సి వచ్చింది. మన జీవిత కాలంలోనే కేంద్రంలో నరేంద్ర మోడీ చారిత్రాత్మకమైన రైతాంగ ఉద్యమాన్ని ఎంతగా అణచిపెట్టాలని చూశారో, ఎన్ని రకాలుగా దుష్ప్రచారం చేశారో చూశాం. చివరకు జరిగింది ఏమిటి, దేశ ప్రజలకు ఆ ప్రధానే క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. అదే ఉద్యమాల బలం. దాన్ని గుర్తించ నిరాకరిస్తే ఆ పాలకుల గతే ఈ ప్రభుత్వానికీ పడుతుంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# అన్ని వ్యవస్థలు అదానీ వైపే!



సుప్రీంకోర్టు తీర్పు కారణంగా అయోధ్యలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలా రామమందిర ప్రాణ ప్రతిష్ట 22న జరగబోతున్నది. మధుర, కాశీ మందిరాల వివాదాలను కూడా తిరగదోడే న్యాయ ప్రక్రియ పూర్తయిపోయింది. క్రోనీ కార్పొరేట్ సామ్రాజ్యాధినేత గౌతమ్ అదానీ గ్రూపు అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన ఫిర్యాదుల కేసును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆ తీర్పు వచ్చిన మరుసటి రోజునే మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నిబంధనలు మార్చింది. పైకి విడివిడిగా కనిపించే ఈ పరిణామ క్రమం వెనక వున్న వ్యవస్థాగతమైన లింకేమిటో తెలియాలంటే న్యాయం అన్నదాని గురించి కారల్ మార్క్స్ ప్రసిద్ధ వాక్యాలు గుర్తు చేసుకోవలసి వుంటుంది. 'చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంటుంది గానీ వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదు.' 'మత రాజ్య వ్యవస్థలో దైవ దూషణ అన్నిటి కంటే పెద్ద నేరంగా వుంటుంది. రాచరికంలో రాజద్రోహానికి అత్యధిక శిక్ష. వర్గ సమాజంలో ప్రైవేటు ఆస్తికి భంగం కలిగించే చర్య అనుమతించబడదు.' 45 ఏళ్ల కిందట ఆంధ్రా యూనివర్సిటీ ప్రసంగంలో ఈ వాక్యాలను ఉటంకించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చిన్నపరెడ్డి దాన్ని వివరించడానికి మూడు ఉదాహరణలివి. విచిత్రంగా ఇప్పుడు భారత దేశంలో ఈ మూడు లక్షణాలు కలిసి కనిపిస్తున్నాయి. గుళ్లూ గోపురాల వివాదాలు, రాజద్రోహ కేసులు, బడా ఆశ్రిత పెట్టుబడిదారులను కాపాడే మార్కెట్ శాసనాలు ఏక కాలంలో అమలవుతున్నాయి.

**అదానీ అనుబంధం, హిండెన్‌బర్గ్ పరిశోధన**

నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుంచి కేంద్రం వత్తాసుతోనే దేశ విదేశాల్లో అదానీ గ్రూపు చెలరేగిపోవడం అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వ సంస్థల ఆస్తులు, కాంట్రాక్టులు దానికే వెళ్లేలా చేయడంలో బిజెపి ప్రభుత్వ పాత్ర చాలా సార్లు వెల్లడైంది. ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి దేశాల్లోనూ అదానీ గ్రూపు తరపున మోడీ సిఫార్సులు చేసినట్టు ఆ దేశాల నేతలే వెల్లడించారు. ఎ.పి లో గంగవరం, కృష్ణపట్నం వంటి రేవులతో సహా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ సహా అనేక ఆస్తులు, టెంటర్లు వారికే దక్కాయి. మరోవైపున స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు షేర్ల రేట్లు విపరీతంగా పెరిగిపోతూ వచ్చాయి. అతి పెద్ద కార్పొరేట్‌గా అంబానీల స్థానంలో అదానీ అవతరిస్తున్నట్టు కనిపించింది. అటు అదానీ ఇటు అంబానీ మధ్యలో ప్రధాని అనేది నానుడిగా మారింది. అంబానీలు అన్ని ప్రభుత్వాల్లోనూ చక్రం తిప్పినా మోడీ హయాంలో ఆయన ఇష్టుడైన కుబేరుడుగా అదానీకి తిరుగులేకుండా పోయిందని పారిశ్రామిక వర్గాలు భావించాయి. ఇలాంటి తరుణంలో 2023 జనవరి 24న హిండెన్‌బర్గ్ రిసెర్చి గ్రూపు అదానీ వ్యవహారాలపై ఒక సంచలన పరిశోధనా నివేదిక ప్రకటించింది. ఈ గ్రూపు షేర్లు ఇంతగా విజృంభించడం వెనక అనైతిక ఆర్థిక పద్ధతులు న్నాయనీ వెల్లడించింది. అదానీ గ్రూపు బినామీల ద్వారా తన షేర్లను అరువు తీసుకొని మార్కెట్ రేటుకు అమ్ముతూ మళ్లీ తక్కువ రేటుకు కొంటూ, కృత్రిమంగా గిరాకీ పెంచినట్టు వెల్లడించింది. స్టాక్ మార్కెట్ భాషలో దీన్నే షార్ట్ సెల్లింగ్ అంటారు. అంటే ఒక సంస్థ మార్కెట్‌లో తన షేర్లను తనే తీసుకుని భారీగా అమ్మడం, తర్వాత చౌకగా కొనడం, రేటు పెరిగాక విడుదల చేయడం. ఇదే ఒక అభ్యంతరకర మార్గమైతే ఆ సంస్థకు సంబంధించిన బినామీలు లేదా భాగస్వాముల ద్వారానే భారీగా కొనుగోళ్లు, అమ్మకాలు చేయించి జోరుగా పెరిగిపోతున్న భ్రమ కలిగించడం. ఇదంతా ఎందుకంటే సాధారణ మదుపరులు ఎగబడిపోయి షేర్లు కొనుగోలు చేయడానికి. మార్కెట్ విలువ బాగా పెంచి చూపించి రుణాలు, అడ్వాన్సులు పుట్టించుకోవడానికి, అన్నిటినీ మించి ప్రత్యర్థులను దెబ్బ తీయడానికి, ఈ క్రమంలో వీటినే ఆధారంగా చూపి ప్రభుత్వ బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి ఉదారంగా అప్పులు, భాగస్వామ్యాలు పొందడానికీ ఇవి ఉపయోగపడతాయి. అదానీ విషయంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా అనేక సంస్థలు విస్తారంగా సహకరించాయి. ఇదేగాక షేర్ల కొనుగోలులోనూ అవీ పాలుపంచుకున్నాయి. ఈ క్రమంలో విపరీతంగా వందల కోట్లు చేతులు మారి మనీ లాండరింగ్ కార్యకలాపాలు సాగాయి. దీనిపై రెండేళ్ల పరిశోధన జరిపి ఇందుకు సంబంధించిన అనేక వాస్తవాలు, వివరాలు హిండెన్‌బర్గ్ బయిటపెట్టింది. ఆ సమయంలో అదానీ గ్రూపు పెరుగుదల 817 శాతంగా వుండింది. ఆస్తుల విలువ రూ.17,80,000 కోట్లు. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీ వ్యవహారాలపై వెంటనే దర్యాప్తు జరపాలనీ, అన్ని నిజాలు బయిటపెట్టాలనీ ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి.

**సుప్రీం కోర్టులో జరిగిందేమిటి?**

అదానీపై తీవ్రమైన ఈ ఆరోపణలను విచారించడం కోసం ఒక కమిటీని నియమించాలంటూ ఫిబ్రవరిలో సుప్రీం కోర్టులో పిల్ దాఖలైంది. కోర్టులోనూ పార్లమెంటులోనూ పోరాటం జరుగుతున్నా కేంద్రం కనీసంగా స్పందించలేదు. అదానీ గ్రూపు తనను తాను సమర్థించుకుంటూ ఎదురు దాడి చేసింది. అంతేగాక దూసుకుపోతున్న భారతీయ కంపెనీని దెబ్బ తీయడం కోసం దేశ వ్యతిరేక శక్తులు కుట్రలు పన్నుతున్నాయని బిజెపి నేతలు కొత్త పల్లవి అందుకున్నారు. ఎట్టకేలకు మూడు మాసాల తర్వాత మార్చి 2న సుప్రీంకోర్టు దీనిపై విచారణ జరిపి రెండు మాసాలలోగా నివేదిక నివ్వాలని సెబీని ఆదేశించింది. స్టాక్ మార్కెట్ లావాదేవీలలోనూ డబ్బు మార్పిడిలోనూ అక్రమాలు నిగ్గు తేల్చాలన్నది. మరోవైపున కోర్టు తరపున కూడా ఒక త్రిసభ్య కమిటీని నియమించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభరు మనోహర్ సప్రే అధ్యక్షతన ఈ కమిటీ నివేదిక మే 19న అందజేసింది. అక్రమాలకు పాల్పడినట్టు ఆధారాలు దొరకలేదని సమర్థించింది. దీనిపై సెబీ వ్యవహరించిన తీరులోనూ ఉల్లంఘనలు లేవంటూనే పూర్తి వివరాలు రాబట్టడంలో అది విఫలమైనట్టు పేర్కొంది. ఏవో పరిశోధనా సంస్థలు అనేక ఆరోపణలు తీసుకొచ్చినా వాటి మూలాలలోకి వెళ్లడంలో సెబి కృతకృత్యం కాలేకపోయింది. అదానీ గ్రూపు షేర్ల విపరీత పెరుగుదల కారణాలు, పెట్టుబడి పెట్టిన కంపెనీలతో వారి బాంధవ్యం వంటి అంశాలను కూడా నిగ్గు తేల్చలేదని విమర్శించింది. సెబీ నిబంధనల మార్పు వల్ల పారదర్శకత లేకుండా పోయిందనీ, లోపాయికారీ పెట్టుబడులు సమకూర్చేవారి వివరాలు దాచిపెట్టబడ్డాయనీ కూడా ఈ కమిటీ చెప్పింది. నిజానికి 2014 లోనే డిఆర్ఐ (డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్) దృష్టికి ఈ ఆరోపణలు వచ్చాయనేది ఇక్కడ గమనించాలి. వీటిపై విచారణ జరుగుతున్నట్టు 2020లో 2021లో పార్లమెంటుకు కేంద్రం సమాధానమిచ్చింది. తీరా చూస్తే ఆ దర్యాప్తు లోపభూయిష్టంగా వున్నట్టు సుప్రీం నియమించిన కమిటీనే ఇక్కడ చెప్పడం గమనించదగింది. ఈలోగా తాజా ఆదేశాల ప్రకారం రెండు మాసాల్లో నివేదిక నివ్వాల్సిన సెబీ ఆగస్టు వరకూ పొడగింపు పొందింది. ఇలా మొత్తం ప్రహసనంగా మారిపోగా రాజకీయంగా దానిపై ఎంత కల్లోలం రేగుతున్నా అదానీ మాత్రం యథాతథంగా కార్యకలాపాలు సాగిస్తూ పోయారు. నవంబరు నాటికి వాదనలు వినడం పూర్తి కాగా తీర్పు రిజర్వు చేసిన చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం జనవరి 3న ప్రకటించిన తీర్పు దేశానికి దిగ్భ్రాంతి కలిగించింది.

**అయితే ఓకె..అంతా రైటే..**

సెబీ విచారణలో ఎలాంటి పొరబాటు లేదని సుప్రీం కోర్టు కితాబునిచ్చింది. అది విఫలమైంది గనక సిబిఐకి దర్యాప్తు అప్పగించాలనే అభ్యర్థనను తోసిపుచ్చుతూ అది అరుదైన సందర్భాల్లో మాత్రమే సాధ్యమని చెప్పడం మరింత విపరీతమైన అంశం. దీనికి సిజెఐ అనేక వాదనలు తెచ్చారు గాని ఎన్ని రాజకీయ వాజ్యాలలో సిబిఐని, ఎన్ఐఎను తీసుకొచ్చారో దేశమంతటికీ తెలుసు. నిజానికి సుప్రీంకోర్టు సమయంలో సింహ భాగం దానికే సరిపోతున్నది.

కంపెనీల షార్ట్ సెల్లింగ్‌పై సెబీ నిబంధనలను తాము నియంత్రించలేమని కూడా చేతులెత్తేసింది. చాలా కాలంగా ఈ విషయంలో పాటిస్తున్న నియంత్రణను కొంతకాలం కిందట మార్చినట్టు వాదించిన సెబీ సమర్థనను ఈ విధంగా సుప్రీం తీర్పు కూడా ఆమోదించింది. అదానీ గ్రూపుపై విస్తారమైన పరిశోధనల సమాచారం, నివేదికలు అందుబాటులో వున్నా సెబీ వాటిని ఉపయోగించుకోలేక పోయిందని తాను నియమించిన కమిటీయే చెప్పినా ధర్మాసనం పట్టించుకోలేదు. పైగా వీరంతా చట్టబద్ధమైన సెబీ నియంత్రణ సంస్థగా విచారిస్తుంటే థర్డ్ పార్టీ (బయిటివారని) ఎందుకని ప్రశ్నించింది. పత్రికల్లో మీడియాలో వచ్చిన నివేదికలను, కథనాలను పరిగణనలోకి తీసుకోనవసరం లేదని ఎదురు వాదించింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ పేపర్స్ (ఒసిసిఆర్‌పి) విడుదల చేసిన నివేదికను పిల్‌లో ప్రస్తావించడాన్ని తోసిపుచ్చింది. ఇది సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధమని చెప్పనక్కర్లేదు. సెబీ అనుసరించిన పద్ధతులు, సూత్రాలు సరైనవా కావా అని చెప్పడం తన పరిధిలో వుండదని కూడా వ్యాఖ్యానించింది. అదానీ వ్యవహారాలను గతంలో ఎన్నడూ తాను దర్యాప్తు చేసిందేలేదని సెబీ తన వాంగ్మూలంలో చెప్పడం ఇక్కడ అతి పెద్ద పిల్లి మొగ్గ. మరోపక్క షార్ట్ సెల్లింగ్‌ను స్టాక్ మార్కెట్ లావాదేవీలను నియంత్రణ చేయడం కోసం తాము భవిష్యత్తులో చర్య తీసుకుంటామని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ ఇచ్చిన హామీని ఓకె చేసింది.

**న్యూస్ క్లిక్ కేసులో ఏమైంది?**

తీర్పు రాగానే సత్యం గెలిచిందని అదానీ గొప్పగా స్వాగతించారు. ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. పరస్పర విరుద్ధాంశాలను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ ప్రతినిధి జైరాం రమేష్ ఒక సమగ్ర ప్రకటన చేశారు. ఈ తీర్పు చాలా నిరుత్సాహ కరమని సిపిఎం పేర్కొంది. ప్రభుత్వం అన్నిటినీ కప్పిపుచ్చడానికి సుప్రీం తీర్పు లైసెన్సుగా మారిందని కూడా సిపిఎం విమర్శించింది. తమాషా ఏమంటే వివరాలు తప్పక వెల్లడించాలని తీర్పు వచ్చిన రెండు రోజుల్లోనే షార్ట్ సెల్లింగ్ నిబంధనలు సెబీ సవరించింది! అదానీని కాపాడే ప్రక్రియ అయిపోగానే వాటి అవసరం తీరిపోయిందన్నమాట. మోడీ రాజ్యంలో సమస్త వ్యవస్థలూ శక్తులూ కూడా అదానీని కాపాడ్డానికే అంకితమైన తీరు ఇది. న్యూస్‌క్లిక్‌పై కేంద్రం దాడికి కారణం నైవేలీ సింఘం ద్వారా దానికి మూడు కోట్ల రూపాయలు అందాయనే ఆరోపణ. వాస్తవానికి అవి చట్టబద్ధంగా జరిగిన లావాదేవీలు. కానీ దాన్ని పెద్ద వ్యవహారంగా చేసి ప్రబీర్ పురకాయస్థ తదితరులను నెలల తరబడి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఇప్పటికీ వేధిస్తూనే వున్నారు. మీడియాపై అదానీ పట్టు అంతులేకుండా పెరిగిపోతున్న స్థితి కూడా చూస్తున్నాం. 17 లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యం అక్రమాలను అంతర్జాతీయ సమాజం లోతులు చూపుతున్నా దాటేస్తున్న ఈ సర్కారు న్యూస్‌క్లిక్ విషయంలో మన దర్యాప్తు సంస్థల సమాచారాన్నే మరో రూపంలో ఇచ్చిన న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ఆధారంగా చూపుతుంది. కానీ అదానీకి సంబంధించిన వేల కోట్ల స్టాక్ భాగోతాలలో మనీలాండరింగ్‌లలో మాత్రం పత్రికల కథనాలపై ఆధారపడలేమని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెబుతుంది. తలకిందులు తర్కం అంటే ఇదే కదూ?

# ఎస్మా గిస్మా జాంతానై అంటున్న అంగన్వాడీలు



నందిగామ జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: అంగ న్వాడీల సమస్యలను పరిష్కరించాలని గత 27 రో జులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది సమ్మె లు నిరసనలు కొనసాగిస్తూ వస్తున్నారు. అదే క్రమం లో పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అం గన్వాడి కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి గత 27 రో జులుగా సమ్మె చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం ఇటీవల కాలంలో అంగన్వాడీలను ఎమర్జెన్సీ సేవల కింద తీ సుకువచ్చి ఎస్మా చట్టాన్ని ఉపయోగించటం జరిగింది అయినప్పటికీ అంగన్వాడీ సిబ్బంది ఎస్మా చట్టం ప్ర యోగించినానిరసనలు ఆపేది లేదని ఖరాఖండిగా తేల్చేశారుసిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గో పాల్, మాట్లాడుతూ.ఎస్మా చట్టం తీసుకొచ్చి అంగ న్వాడీలపై నిర్బంధాలు ప్రయోగించటం సరైనది కాదు.తక్షణమే జీవో నెంబర్ 2 రద్దు చేయాలని డిమాండ్ చేస్తుందన్నారురాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ స్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వా డీలు డిమాండ్ చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుం డా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను విచ్చిన్నం చేయటానికి ఉద్యోగాలు తీసేస్తామని బెది రింపుధోరణితో అధికారులు మంత్రులు బెదిరిస్తున్నా రు ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యలు తక్షణమే ప రిష్కరించాలని అంగన్వాడిలో అడిగిన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నారుఈ కా ర్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు,స య్యద్ ఖాసిం ,వి.రవిశేఖర్ ,జి.గోపినాయక్ డివైఎఫ్ఐ జి ల్లా నాయకులు లాల్ సాలయ్ ,కర్రి వెంకటేశ్వర రావు, వి.ఏసోబు,జంగా దమోదర్, అంగన్వాడీ వర్క ర్స్ అం డ్ హెల్పర్ సీనియర్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కో ల్లి సరళ , మహాలక్ష్మి,లక్ష్మీ,వెంకట్రావమ్మ,వేణు, పిచ్చి మ్మ, వనిత, రాణి, మేరి ,తదితరులు పాల్గొన్నారు

## 2.80 కోట్లతో గుడ్లవల్లేరు మండలంలో బిటి రోడ్లు



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : 2 కోట్లతో పోలివెట్ల నుండి అంగలూరు చెరువు వరకు 4.4 కి.మీ. మేర బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం కుచ్చికాయలపూడిలో ఎంపిపి కొడాలి సురేష్, మండల వైఎస్సార్సీపీ నాయకులు కోగంటి ధనుంజయ, సర్పంచ్ లక్ష్మీ నారాయణ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే మరో 80 లక్షలతో జేవ్స్ పేట నుండి కట్టవానిచెరువు వరకు 2.2 కి.మీ. మేర బిటి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం వైఎస్సార్ నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఏ కొడాలి నాని నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు జరుగుతున్నా టిడిపి నాయకులు కళ్ళు మూసుకుని నీచరాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల యూత్ అధ్యక్షుడు గుదేరవి, కోటప్రోలు నాగు, అడుసుమిల్లి సత్యనారాయణ, పిన్నమనేని రాఘవేంద్ర, అల్లూరి ఆంజనేయులు, ఆర్ అండ్ బి ఇఇ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ రామస్వామి, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కూల్ ను సైతం వదలని భూ కబ్జాదారులు....

## స్కూల్ బిల్డింగును పడగొట్టి స్థలాన్ని కబ్జా చేసిన నాయకులు...



కారంపూడి..జనవరి07...ప్రజాపాలన.. ప్రతినిధి...మండలం లోని గాదెవారిపల్లి గ్రామంలో బడిని సైతం వదలని భూకబ్జా బకాసురులు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం సుమారు 15 సెంట్లు గల స్థలంలో స్కూల్ బిల్డింగ్ లో చదువుతున్న విద్యార్థులను అదే గ్రామంలోని వేరే స్కూల్ కి పంపించి స్కూల్ బిల్డింగ్ ను కూలదోసి స్థలాన్ని అధికార పార్టీ నాయకులు కబ్జా చేశారు. పిల్లలని సైతం దూరంలోని వేరే స్కూల్ కి పంపి భవనాన్ని పడగొట్టారంటే ఆ శాఖ అధికారులపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలంలోని బిల్డింగ్ ని పడగొట్టాలంటే పలు అనుమతులతో పాటు ఆయా శాఖ ఇంజనీర్ల ద్వారా శిథిలావస్తు వచ్చిందని సర్టిఫికెట్ తీసుకొని మండల పరిషత్ ఆధీనంలో ఉన్న స్కూళ్లను మండల పరిషత్ శాఖ అధికారులకు తెలియజేసి ఆ గ్రామ కార్యదర్శి ద్వారా స్కూల్ బిల్డింగ్ ని పడగొట్టాల్సి ఉంటుంది ఇదేమి జరగకుండానే పంచాయతీ, మండల పరిషత్ మరియు విద్యా శాఖ అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై స్కూల్ బిల్డింగ్ ని పడగొట్టడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. గ్రామంలోని చదువుకునే చిన్న పిల్లల్ని దూరం పంపించకుండా ఉండేందుకు అప్పటి ప్రభుత్వాలు స్కూల్ బిల్డింగులు ఏర్పాటు చేసి చిన్న పిల్లలు చదువుకునేందుకు వీలుగా అక్షరాభ్యాసం పెరిగేందుకు కృషి చేసాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వైఎస్ఆర్ సిపి పాలనలో సైతం విద్యాభివృద్ధికి అనేక పథకాలు చేపట్టి నాడు నేడు పేరుతో ఆయా ప్రభుత్వ స్కూల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుండగా ఆ గ్రామంలో మాత్రం అధికార పార్టీ చెందిన నాయకులు మరియు కొంతమంది అధికారులతో కుమ్మక్కై స్కూల్ బిల్డింగ్ పడగొట్టడం ఎంతవరకు కరెక్ట్ అనేది అర్థం కాని ప్రశ్నగా మిగులుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలగజేసుకొని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని మరొక స్కూల్ బిల్డింగ్ ఏర్పాటు చేసి చదువుకుని చిన్న పిల్లల చదువుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రత్యేక హెూదాపై ఏనాడు ఒక్కప్రెస్ మీట్ ఇవ్వని జగన్మోహన్ రెడ్డి



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 7 ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ హృదయపూర్వక నమస్కారాలు 98% హామీలు అమలు చేశానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గారు ప్రత్యేక హెూదాపై గాని రాజధాని అంశంపై గాని రైల్వే జోన్ విషయంపై గాని పోలవరం ప్రాజెక్టుపై గాని సిపిఎస్ రద్దు పైగా అని ఏటా జాబ్ క్యాలెండర్ ప్రత్యేక హెూదాపై గాని ఏనాడు అన్న ఒక్క ప్రెస్ మీట్ ఇచ్చారా ఎక్కడ మీరు అమలు చేసిన హామీలు గతంలో ప్రతిపక్ష నేతగా మీరు ప్రత్యేక హెూదాపై 25 కు 25 మంది ఎంపీలు రాజీనామా చేస్తే దేశం మొత్తం మన వైపు చూస్తుంది అని మేకపోతు, గాంబీర్యం ప్రదర్శించిన మాట వాస్తవమా కాదా ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకుండా చేసిన వ్యక్తి మీరే జగన్మోహన్ రెడ్డి గారు అంగన్వాడి పారిశుధ్య కార్మికులు కాంట్రాక్ట్ ఉద్యోగులు విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఇట్లు పల్లం సరోజినీ జీవన్ బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి

# అభివృద్ధిని ఓర్వలేని టిడిపి ప్రభుత్వం: విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి నియో జకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుంటే తె లుగుదేశం నాయకులు ఓర్వలేకపోతున్నారని ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను అన్నారుఆదివా రం నాడు పట్టణం, బలుసుపాడు రోడ్డు, ముక్త్యాల రోడ్డుల నందు సుమారు కోటి రూపాయలతో పట్కారి, వడ్డె ర,పద్మశాలిల శ్మానవాటికల అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కుల సంఘాల పెద్దల తో కలిసి ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉ దయభాను, వారి తనయులు యువ నాయకులు సా మినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు చేశారుఈ సంద ర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలోని బ లుసుపాడు, ముక్త్యాల రోడ్డులలో ఉన్న పట్కారి, వడ్డె ర,పద్మశాలిల శ్మానవాటికలను కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రహరీ, బోర్లు, గదులు తదితర మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తుంటే టిడిపి వారు అడ్డుతగలడం సిగ్గుచేటు అన్నారు. పేద లకు ఇల్లు, ఊర చెరువు, షాధిఖాన, హైవే బస్టాండు, రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు స్థానిక తె లుగుదేశం నాయకులు కోర్టులకు వెళ్లి అడ్డుకుంటు న్నారని విమర్శించారు. వీటన్నిటిని నియోజకవర్గ ప్ర జలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపికి సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చే సినా తాను జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని వి ధాలుగా అభివృద్ధి చేస్తానని తేల్చి చెప్పారుఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బలిజేపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేనలో చేరిక



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, బలిజేపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో బుల్లితెర నటుడు అయిన ఒంగోలు శ్రీనివాసాచారితో పాటు కుర్రా మోహన్ సాయిమణీంద్ర, అనుమోలు బాలకృష్ణ, కొప్పురపు పవన్ కళ్యాణ్, కుంభా కోటేశ్వరరావు, ఆలా ప్రియ కుమార్, అనుమోలు హరీష్ బాబు, బోయిన శ్రీనివాసరావు, బొమ్మలాపురం నరసింహారావు, ఆలా వెంకటస్వామి తదితరులు ఉన్నారు. వీరంతా గ్రామానికి చెందిన వివిధ సామాజిక వర్గాలకు సంబంధించిన విద్యావంతులైన యువకులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సదరు యువకులు మాట్లాడుతూ తామంతా చాలాకాలంగా పవన్ కళ్యాణ్ గారిని గమనిస్తూ వస్తున్నామని, రాష్ట్ర శ్రేయస్సు పట్ల వారికి ఉన్న నిబద్ధత మరియు వారిలోని నిజాయితీలు తమను అమితంగా ఆకర్షించాయని కనుకనే జనసేన పార్టీ విజయం కోసం తాము సైతం కష్టపడి పనిచేయడానికి సంకల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులను జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అభినందించారు. చేరిక సమయంలో వీరితోపాటు రాజుపాలెం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనీష్, సత్తెనపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ సిరిగిరి మణికంఠ, ఉమ్మడి గుంటూరుజిల్లా అధికార ప్రతినిధి తవిటి భావనారాయణ, పార్టీ నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వరరావు, గలభా మురళి, అంకాళ్ళ దేవిడ్, పెమ్మా అత్తిలేష్ తదితరులు పాల్గొన్నారు.

















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315



దేశరాజధాని న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో అరుదైన సర్జరీ జరిగింది. అక్షిత అనే ఐదేళ్ల బాలిక స్పృహలో ఉండి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేయించుకుంది. చిన్నారిని మెలకువతో ఉంచి న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించింది. మెలకువగా ఉండి ఈ సర్జరీని చేయించుకున్న ప్రపంచ అతి పిన్న వయస్కురాలిగా బాలిక నిలిచిందని ఎయిమ్స్ డాక్టర్లు వెల్లడించారు. ఈ సర్జరీ టెక్నిక్‌ని 'అవేక్ క్రానియోటమీ'గా పిలుస్తారని, ఎడమ పెరిసిల్వియన్ ఇంట్రాయాక్సియల్ బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో దీనిని ఉపయోగించినట్టు డాక్టర్లు వెల్లడించారు. కాగా, జనవరి 4వ తేదీన ఈ సర్జరీ జరిగినట్టు ఎయిమ్స్ అధికారులు వెల్లడించారు.

# గ్రేట్ ఎఫర్ట్!

## బాలిక ధైర్యవంతురాలు

- మెలకువతో ఉండి బ్రెయిన్ సర్జరీ చేయించుకున్న చిన్నారి
- ఢిల్లీ ఎయిమ్స్‌లో అక్షితకు అరుదైన శస్త్రచికిత్స
- 'అవేక్ క్రానియోటమీ' చికిత్స
- మెదడు ఎడమవైపు భాగంలో కణితి తొలగింపు

**బాలిక మెదడులో కణతి గుర్తింపు..**

బాలిక మెదడు ఎడమ వైపు భాగంలో స్పీచ్ లేదా లాంగ్వేజ్ ప్రాంతానికి అనుకుని కణితి ఉన్నట్టుగా చిన్నారి మూర్ఛల హిస్టరీ, మెదడు ఎంఆర్ఐ స్కాన్‌ల ద్వారా వైద్యులు గుర్తించారు. బాలికకు లోకల్ అనస్థీషియా ఇవ్వడానికి తీసుకున్న సమయంతో కలిపి మొత్తం 3 గంటలపాటు సర్జరీ కొనసాగిందని డాక్టర్లు తెలిపారు. ప్రక్రియ అంతా బాలిక స్పృహలోనే ఉండడంతో న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించిందని, మేల్కొని ఉన్నప్పుడు కణితిని తొలగించడం ద్వారా నరాల సంబంధిత లోపాలను చాలా వరకు తగ్గించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కొంత నొప్పిని అనుభవించాల్సి ఉంటుందని వెల్లడించారు.

**సర్జరీ సమయంలో ఇలా చేశారు..**

ఆపరేషన్ ప్రక్రియ మధ్యలో మూర్ఛ రాకుండా బాలిక మెదడు ఉపరితలంపై ఐస్ కోల్డ్ సెలైన్‌ను ఉపయోగించామని డాక్టర్లు తెలిపారు. సర్జరీ సమయంలో చిన్నారికి వివిధ వస్తువులు, జంతువుల బొమ్మలను చూపించారు. కాగా సర్జరీ అనంతరం చిన్నారి అక్షిత ఆరోగ్యంగానే ఉందని, సోమవారం ఇంటికి పంపించనున్నట్టు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. డాక్టర్ మిహిర్ పాండియా, డాక్టర్ జ్ఞానేంద్ర పాల్ సింగ్ నేతృత్వంలోని బృందం ఈ సర్జరీ నిర్వహించింది.

# తిప్పాయ పల్లెలో వింత సాంప్రదాయం



అన్నమయ్య జిల్లా: పుల్లంపేట మండలం, తిప్పాయ పల్లెలో గ్రామస్తులు వింత సాంప్రదాయం పాటిస్తున్నారు. ఆదివారం ఉదయం సంజీవరాయుడి స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అయితే మహిళలకు ఈ ఆలయంలో ప్రవేశం లేదు. మగవారే పొంగళ్లు పొంగిస్తారు. దీంతో "మగవారి పొంగళ్లు" అని పేరుంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ముందువచ్చే ఆదివారం సంజీవరాయుడి ఆలయంలో 'మగవారిపొంగళ్ల' సంబరాలు జరుగుతాయి.హనుమాన్.. ఆ పేరు చెబితే చాలు ధైర్యం. కలియుగం ఉన్నంతవరకూ చిరంజీవిగా నిలుస్తూ, భక్తుల కష్టాలను తీరుస్తూ ఉంటాడని అందరి నమ్మకం. వాయుదేవుని పుత్రుడైన ఈ హనుమంతుడు శ్రీరామ దాసుడు.ఇక హనుమంతుడుకి భారత దేశంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. అయితే మనం తెలుసుకునే ఈ దేవాలయం మాత్రం అత్యంత ప్రత్యేకమయ్యింది. హనుమంతుడు ఆవిర్భవించిన పరమ పవిత్రమైన ప్రాచీన క్షేత్రాలలో 'వెల్లాల'. కడప జిల్లా ప్రొద్దుటూరుకు సమీపంలో ఈ క్షేత్రం విలసిల్లుతోంది. సంజీవ రాయుడుగా ఇక్కడ హనుమంతుడు పూజాభిషేకాలు అందుకుంటూ ఉంటాడు. ఈ సంజీవ రాయుడు కొలిచిన వారికి కొంగు బంగారమై నిలుస్తాడని భక్తుల విశ్వాసం. రామ రావణ యుద్ధ సమయంలో లక్ష్మణుడు మూర్ఛిల్లిన ప్పుడు సంజీవని మొక్క కోసం బయలుదేరిన హనుమంతుడు.. సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇచ్చేందుకు ఇక్కడి కుందూ నది దగ్గర ఆగాడట. అయితే మహర్షులు హనుమంతుడిని దర్శించుకున్న అనంతరం.. కాసేపు ఉండమనగా.. హనుమంతుడు 'వెల్లాలి .. వెల్లాలి' అంటూ ఆతృతను కనబరిచాడట. అందుకే ఈ గ్రామానికి 'వెల్లాల' అనే పేరు వచ్చిందని గ్రామస్థులు అంటుంటారు. ఇక మహర్షుల అభ్యర్థన మేరకు ఆ తరువాత కాలంలో ఇక్కడ వెలసిన స్వామికి, 15వ శతాబ్దంలో హనుమంత మల్లు అనే రాజు ఆలయాన్ని నిర్మించారట. ఇక ఇక్కడి స్వామివారిని దర్శించుకోవడం వల్ల.. ఆకు పూజలు జరిపించడం వల్ల.. ఆపదలు, గ్రహదోషాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. అదేవిధంగా, వ్యాధులు, బాధలు కూడా దూరమవుతాయనేది భక్తుల విశ్వాసం. స్వామివారికి ప్రీతికరమైన వడమాలలను భక్తి శ్రద్ధలతో సమర్పిస్తూ వుంటారు. ఆరోగ్య సమస్యలు, బాలారిష్టాలు ఉన్నవారు ఇక్కడ స్వామిని సేవిస్తే తప్పక అవి దూరం అవుతాయని పండితులు పేర్కొంటున్నారు.



# ప్రజ్వరిల్లే జ్వాలలు!

## సౌర గాలులపై అధ్యయనం

- మరీ దగ్గర నుంచి ఫొటోల సేకరణ
- సూర్యుడికి సమీపంలో మన రాకెట్
- లగ్రాంజ్ పాయింట్ కక్ష్యలోకి ఆదిత్య ఎల్-1
- 127 రోజులు ప్రయాణించిన ఆదిత్య
- వివిధ విన్యాసాలతో సక్సెస్ చేసిన ఇస్రో

భగభగలాడే అగ్నిగుండం లాంటి సూర్యుడ్ని పరిశోధించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆదిత్య ఎల్ 1 వ్యోమనౌకను పంపించింది. ఈ ప్రయోగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. చారిత్రాత్మక ఘట్టం అనదగ్గ రీతిలో ఆదిత్య ఎల్ 1 భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్ 1 వద్ద ఉన్న సౌర కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ లగ్రాంజ్ పాయింట్ 1 నుంచి ఆదిత్య ఎల్ 1 సూర్యుడి ఉపరితలం గురించి పరిశోధనలు చేపట్టనుంది.

**127 రోజుల జర్నీ..**

గతేడాది సెప్టెంబరు 2న శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఆదిత్య ఎల్ 1 నింగికి ఎగిసింది. ఈ వ్యోమనౌకను పీఎస్ఎల్వీ సి57 రాకెట్ రోదసిలోకి మోసుకెళ్లింది. లగ్రాంజ్ పాయింట్ 1 వద్ద కక్ష్యలోకి చేరేంతవరకు ఆదిత్య స్పేస్ క్రాఫ్ట్ 127 రోజులు ప్రయాణించింది. ఇస్రో వివిధ విన్యాసాలతో ఆదిత్య ఎల్ 1ను లగ్రాంజ్ పాయింట్ 1 దిశగా తీసుకెళ్లింది.

**ప్రజ్వరిల్లే జ్వాలల చిత్రీకరణ..**

ఇందులోని హై ఎనర్జీ ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ సూర్యుడిపై ప్రజ్వరిల్లే జ్వాలలను చిత్రీకరించింది. ఇక, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్ సౌర గాలులను అధ్యయనం చేస్తుంది. ఆదిత్య ఎల్ 1లోని సోలార్ అల్ట్రావయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ ఇప్పటికే సూర్యుడి చిత్రాలను అతి చేరువ నుంచి చిత్రీకరించింది.

# వైసీపీలో గందరగోళం

- సిట్టింగ్‌లకు టికెట్ కేటాయింపుపై కానరాని స్పష్టత
- ఇప్పటికే 'గాజువాక' సమన్వయకర్త మార్పు
- పెందుర్తి నుంచి మరోసారి అవకాశం ఉండబోదని అదీప్‌రాజ్‌కు సంకేతాలు?
- 'సౌత్'లో వాసుపల్లి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న సొంత పార్టీ కార్పొరేటర్లు
- భీమిలిలో ముత్తంశెట్టికి ఇంకా లభించని గ్రీన్‌సిగ్నల్
- మరోవైపు ఎంపీ అభ్యర్థి కోసం అన్వేషణ
- ఒక దశలో ముత్తంశెట్టి, అదీప్‌రాజ్‌లలో ఒకరిని బరిలోకి దింపాలని ప్రతిపాదన
- ఇద్దరూ ససేమిరా అన్నట్టు సమాచారం



ముత్తంశెట్టి శ్రీనివాసరావు



వాసుపల్లి గణేష్‌కుమార్



అదీప్‌రాజు

విశాఖపట్నం: ఎన్నికల వేళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విచిత్ర పరిస్థితి నెలకొంది. పార్టీలో టికెట్ల కోసం విపరీతమైన పోటీ ఉందంటూ నిన్నమొన్నటివరకూ బిల్డప్ ఇచ్చిన నేతలు...ఇప్పుడు అభ్యర్థుల కోసం గాలింపు మొదలెట్టినట్టు తెలిసింది. ఈ క్రమంలో జిల్లాలో ఒకటి, రెండు నియోజక వర్గాలు మినహా మిగిలిన నియోజకవర్గాల నుంచి రోజుకొకరి పేరు ప్రచారంలోకి వస్తోంది. ఎంపీ అభ్యర్థి కోసం కూడా అధిష్ఠానం అన్వేషణలో ఉంది.జిల్లాలో ఆరు నియోజకవర్గాలు పూర్తిగా, పెందుర్తి నియోజకవర్గం పాక్షికంగా ఉన్నాయి. 2019 ఎన్నికల్లో తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా, గాజువాక, భీమిలి, పెందుర్తి నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. విశాఖ లోక్‌సభ స్థానాన్ని వైసీపీ స్వల్ప ఆధిక్యంతో దక్కించుకుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి వైసీపీ పంచన చేరిపోయారు. ప్రస్తుతం వాసుపల్లికి, నియోజకవర్గంలోని వైసీపీ కార్పొరేటర్లకు పొసగడం లేదు. ఇక భీమిలి నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావును రెండేళ్ల కిందట మంత్రివర్గం నుంచి తొలగించారు. తర్వాత జిల్లా పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చినప్పటికీ కొంతకాలానికే అందులో నుంచి తీసేశారు.దీంతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు డీలాపడిపోయాయి. ఇకపోతే పెందుర్తి, గాజువాక ఎమ్మెల్యేల పనితీరుపై అధిష్ఠానం సంతృప్తికరంగా లేదు.వచ్చే ఎన్నికల్లో సర్వేల ఆధారంగానే టికెట్లు ఇస్తామంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చాలామందికి సిట్టింగ్‌లకు నో చెబుతున్నారు. జిల్లాలో ఇప్పటికే గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి టికెట్ ఇవ్వడం లేదని చెప్పి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావును సమన్వయకర్తగా ప్రకటించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు కూడా అక్కడ టికెట్ ఇవ్వడం లేదని ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్టు పార్టీలో ప్రచారం జరుగుతోంది. సిట్టింగ్‌లను తీసేస్తే వారి స్థానంలో ఎవరిని తెచ్చి పెడతారోనని ఆయా నియోజకవర్గాల్లో ద్వితీయశ్రేణి నేతలు ఆందోళన చెందుతున్నారు. దక్షిణ నియోజకవర్గ టికెట్ వాసుపల్లికి ఇస్తే తాము సహకరించేది లేదంటూ కార్పొరేటర్లు బహిరంగంగానే చెప్పడం, కొంతమంది కార్పొరేటర్లు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోవడంతో అధిష్ఠానం కూడా పునరాలోచనలో పడినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. భీమిలి నుంచి పోటీకి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు కూడా ఇంకా గ్రీన్‌సిగ్నల్ రాలేదని చెబుతున్నారు.

**ఎంపీ అభ్యర్థి కోసం గాలింపు**

విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తగా ప్రకటించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తూర్పు నుంచి ఎంవీవీ పోటీకి దిగడం ఖాయమని తేలిపోయింది. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎంవీవీ స్థానంలో ఎంపీగా కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీలో ప్రస్తుతం ఉన్న నేతలు ఎవరూ ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతోపాటు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌లను ఎంపీగా పోటీ చేయడంపై పార్టీ నేతలు అభిప్రాయం కోరగా, ఇద్దరూ ససేమిరా అన్నట్టు తెలిసింది. దీంతో ఎవరిని ఎంపీగా పోటీకి దింపుతారనే దానిపై పార్టీలో అనిశ్చితి నెలకొంది. అధికారంలో ఉన్న పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసేందుకు ఆశావహులు పోటీ పడాల్సింది పోయి...అభ్యర్థి కోసం అధిష్ఠానం గాలిస్తున్నట్టు తెలిసి నేతలు నిట్టూరుస్తున్నారు.

గడిచిన నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుండడం, మరోవైపు టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడంతో గెలుపుపై అనుమానం రావడంతోనే తమ నుంచి వలసలు పెరిగిపోయాయని అధికార పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. కొన్నాళ్ల కిందట పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన పంచకర్ల రమేష్‌బాబు, దక్షిణ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు పార్టీని వీడి జనసేనలో చేరిపోయారు. వారం కిందట ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీని వీడి జనసేనలో చేరారు. ఆ తరువాత రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. సుధాకర్ అనుచరులుగా గుర్తింపు పొందిన మరో ఐదుగురు కార్పొరేటర్లు కూడా త్వరలో వైసీపీని వీడతారనే ప్రచారం జరుగుతోంది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతాయనగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు నేతలతో పాటు, కార్యకర్తలను కలవరపెడుతున్నాయి.

# రా కదలిరా తెలుగుదేశం పిలుస్తోంది రా సభకు భారీ గా తరలి వెళ్లిన జనం




నందిగామ జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదలిరా తెలు గుదేశం పార్టీ పిలుస్తుంది రా అనే సభకు పట్టణ ని యోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య సారధ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విరివిగా ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సౌమ్య జండా ఊపి ప్రారంభించారు

# చంద్రబాబు సభకు భారీగా తరలి వెళ్లిన తెదేపా శ్రేణులు

## జండా ఊపి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి తె లుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరువూరులో జరుప తల పెట్టిన భారీ బహిరంగ సభకు పట్టణం నుంచి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాజీమంత్రి నెట్టెం రఘురాం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భా రీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమాన్ని తాతయ్య జం డా ఊపి ప్రారంభించినారు

# ఆ నెత్తుటి కూడు మాకొద్దు

- పాలస్తీనీయుల పక్షానే మేము
- కేంద్రానికి తేల్చి చెప్పిన భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య



ఇజ్రాయిల్‌లో పనుల కోసం వెళ్లేందుకు వేచిచూస్తున్న పాలస్తీనా కార్మికులు

**న్యూఢిల్లీ :** గాజాలో రక్తపుటేరులు పారిస్తూ, పెద్దయెత్తున మారణ హోమం సృష్టిస్తున్న ఇజ్రాయిల్‌లో పనిచేయడానికి మమ్మల్ని పంపిస్తారా? ఆ నెత్తుటి కూడు మాకొద్దు. పాలస్తీనీయుల పక్షానే మేము ఉంటామని భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య కేంద్ర ప్రభుత్వానికి శనివారం తేల్చి చెప్పింది. ఇంతవరకు అమెరికా, బ్రిటన్, కొన్ని యూరప్ దేశాల్లోని రక్షణ రంగ పరికరాలు, బాంబులు తయారు చేసే ఫ్యాక్టరీల్లో కార్మికులు, ఇజ్రాయిల్‌కు ఆయుధాలు ఎగుమతి చేసేందుకు ఓడరేవుల్లో కళాసీలు తిరస్కరించడం చూశాము. ఆ స్ఫూర్తి ఇప్పుడు భారత్‌లోనూ వెల్లివిరుస్తోంది. బీజేపి పాలిత రాష్ట్రాలైన హర్యానా, యుపి, గుజరాత్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో నిర్మాణ కార్మికరులకు అధిక వేతనాలు ఎరగా వేసి, ఇజ్రాయిల్‌కు తరలించాలని బీజేపి ప్రభుత్వాలు చేసిన యత్నాలకు భవన నిర్మాణ కార్మికులు ఆదిలోనే గట్టి షాక్ ఇచ్చారు. ఇజ్రాయిల్ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వేలాదిమంది పాలస్తీనా కార్మికులను నెతన్యాహు ప్రభుత్వం తొలగించింది. గాజాకు చెందిన పాలస్తీనా కార్మికుల వర్క్ పర్మిట్లను రద్దు చేసిన ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనా వర్కర్ల స్థానంలో దాదాపు లక్ష మంది కార్మికులను భారత్ నుండి తీసుకోవడానికి ఇజ్రాయిల్ చర్యలు తీసుకుంటోందని వార్తలు వచ్చాయి.

ఈ మేరకు బీజేపి పాలనలో వున్న రాష్ట్రాల నుండి నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపేందుకు చర్యలు తీసుకోవాలంటూ హుకుమ్ జారీ చేసినట్టు వార్తలొచ్చాయి.. హర్యానా ప్రభుత్వం పదివేల మంది కార్మికులను రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలు నవంబరు తొలినాళ్ళలో ఒక ప్రకటన కూడా జారీ చేశాయి. పాలస్తీనా కార్మికులను తొలగించి ఆ స్థానంలో భారత్ నుండి కార్మికులను పంపాలనుకోవడం అనైతికమైన చర్య అంటూ విమర్శించాయి. ఇటువంటి చర్య తీసుకుంటే, పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోత చర్యలను సమర్ధించినట్లే అవుతుందని స్పష్టం చేశాయి. భారత ప్రభుత్వం ఇచ్చే కనీస వేతనాల కన్నా అధికంగా 1609 డాలర్ల అధిక నెలవారీ వేతనం ఇస్తామంటూ ఆశ చూపి యుపి నుండి నిర్మాణ రంగ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, ఈ వేతనాలేవీ కూడా వెంటనే ఇవ్వరు. కాంట్రాక్టు చివరిలో కార్మికులకు ఇచ్చేలా కాంట్రాక్టు కంపెనీ వద్ద ఈ మొత్తాలను డిపాజిట్ చేస్తారు.

ఈ కాంట్రాక్టు కాల పరిమితి ఏడాది నుండి ఐదేళ్ల మధ్య వుంటుంది. ఇదిలావుండగా, హర్యానా ప్రభుత్వం నుండి కార్మికులను పంపడంపై ప్రకటన రాగానే భారత నిర్మాణ రంగ కార్మికుల సమాఖ్య (సిడబ్ల్యుఎఫ్ఐ) ప్రభుత్వ చర్యలను తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయిల్‌కు ఇలా నిర్మాణ రంగ కార్మికులను పంపడానికి బదులుగా గాజాలో తక్షణ కాల్పుల విరమణ కోసం పిలుపివ్వాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని కోరింది. పాలస్తీనా ప్రజల ప్రయోజనాలకు భారత దేశంలోని నిర్మాణ రంగ కార్మికులు, సమాఖ్య కట్టుబడి వున్నారని, వారికి పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారని సిడబ్ల్యుఎఫ్ఐ పేర్కొంది.

# కొనుగోళ్ల జోష్


- గతవారం సెన్సెక్స్ 180 పాయింట్లు అప్



**ముంబై :** దేశీయ స్టాక్‌మార్కెట్లు వరుస లాభాలతో దూసుకెళ్తున్నాయి. కొనుగోళ్లు వెల్లువెత్తడంతో మార్కెట్లు పుంజుకుని లాభాల జోరును చూపించాయి. గతవారం బీఎస్ఇ సూచీ సెన్సెక్స్ 180 పాయింట్ల వరకు లాభపడింది. సెన్సెక్స్ సూచీ మళ్లీ 72,000 పాయింట్ల మార్కును దాటింది. ఇక నిఫ్టీ 21,700 పాయింట్ల మార్కును దాటింది. వారం చివరి రోజు శుక్రవారం మార్కెట్ భారీ ఒడిదుడుకులను చూసింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో కొనుగోళ్లు కనిపించాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 178 పాయింట్ల జంప్‌తో 72026 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 52 పాయింట్ల లాభంతో 21,170 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఐటీ షేర్లలో అత్యధికంగా లాభపడ్డాయి. ఇక ఆటో, ఎనర్జీ, ఇన్‌ఫ్రా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫార్మా, ఎఫ్ఎంసిజి, మెటల్స్, హెల్త్‌కేర్ రంగాల షేర్లు నష్టపోయాయి. బీఎస్ఇలో లిస్టయిన షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన గురువారం లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ రూ.368.43 లక్షల కోట్లు ఉండగా, శుక్రవారం ఇది రూ.369.23 లక్షల కోట్లకు చేరుకుంది. భారత్ జీడీపి వృద్ధి రేటుపై ప్రభుత్వం సానుకూల దృక్పథాన్ని చూపింది. ప్రభుత్వం 2023–24 జీడీపి(స్థూల దేశీయోత్పత్తి) అంచనాను 7.3 శాతానికి పెంచింది. అంతకుముందు 2022–23లో ఇది 7.2 శాతంగా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి ముందస్తు జాతీయ ఆదాయం అంచనాలను శుక్రవారం కేంద్ర గణాంకాల శాఖ(ఎన్ఎస్ఓ) విడుదల చేసింది. 2023–24లో భారతదేశ జీడీపీ రూ.296.58 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేసింది. జాతీయ ఆదాయం మొదటి ముందస్తు అంచనాలో 2011–12 స్థిరమైన ధరల ప్రకారం, వాస్తవ జీడీపీ 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ. 171.79 లక్షల కోట్లకు చేరుకోనుంది. 2022–23 ఆర్థిక సంవత్సరానికి 160.06 లక్షల కోట్ల జీడీపి తాత్కాలిక అంచనా 2023 మే 31న విడుదల చేశారు. అధికారిక ప్రకటన ప్రకారం, 2023–24 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం జీడీపి రూ. 296.58 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2023 మే 31న విడుదల చేసిన 2022–23 సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక అంచనాల ప్రకారం, జీడీపి రూ. 272.41 లక్షల కోట్లు ఉంది. ఈ గణాంకాలు మార్కెట్‌కు సానుకూల సంకేతాలు ఇవ్వనున్నాయి.

# ఏడేళ్ల కనిష్టానికి స్టార్టప్ నిధులు

- గతేడాది 73 శాతం పతనం




**న్యూఢిల్లీ :** భారతీయ స్టార్టప్‌లు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. మోడి ప్రభుత్వానికి కార్పొరేట్లకు వేల కోట్ల రుణాలు ఇప్పించడంలో ఉన్న ఆసక్తి.. చిన్న సంస్థలకు నిధుల మద్దతు అందించడంలో లేదని స్పష్టమవుతోంది. గతేడాది డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టార్టప్‌ల నిధుల సమీకరణ ఏడేళ్ల కనిష్టానికి పడిపోయాయి. 2016 మూడో త్రైమాసికం నాటి స్థాయికి నిధుల లభ్యత తగ్గింది. గడిచిన త్రైమాసికంలో కొత్త వెంచర్ స్టార్టప్‌లు అత్యల్ప ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్‌లతో తీవ్ర ఆందోళన పరిస్థితులను ఎదుర్కొన్నాయని ట్రాక్సన్ రీసెర్చ్ వేదిక పేర్కొంది. భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, బ్రిటన్, చైనా, సౌత్ ఈస్ట్ ఏసియా దేశాల్లోనూ స్టార్టప్‌లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. 2023లో భారతీయ స్టార్టప్‌లు నిధుల సమీకరణలో దాదాపు 73 శాతం క్షీణతను చవిచూశాయి. అంతకుముందు సంవత్సరంలో 25 బిలియన్లతో పోలిస్తే గతేడాది ఏడు బిలియన్లను సేకరించాయి. 2022 నుంచి స్టార్టప్‌లు నిధుల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఫిన్‌టెక్, రిటైల్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్లు, ఎన్విరాన్‌మెంట్ టెక్, స్పేస్ టెక్ రంగాల స్టార్టప్‌లు ఎక్కువ నిధులు సమీకరించగలిగాయి. గతేడాది ఫిన్‌టెక్ రంగం 2.8 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించగా.. అంతక్రితం ఏడాది 5.8 బిలియన్ డాలర్లను పొందాయి. 2023లో రిటైల్ రంగం స్టార్టప్‌లు 67 శాతం పతనంతో 1.9 బిలియన్ డాలర్ల నిధులను అందుకున్నాయి.

# ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు

- వారి జేపులు నింపేందుకే కాళేశ్వరం
- కేసీఆర్ గెలిస్తే ఆయకట్టు ధ్వంసమయ్యేది
- ఇంజనీర్లు హెచ్చరించినా పట్టించుకోలేదు
- మాజీ సీఎంపై మండిపడ్డ కోదండరాం
- కాళేశ్వరం లోపాలపై ప్రెస్‌క్లబ్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



'ఎక్కడ పైసలు నష్టుడు చేస్తయో.. అక్కడ జ్ఞానం పని చేయదు' అనేది ఎనుకటి సామెతని, కాళేశ్వరం విషయంలో కేసీఆర్ తీరుకు ఇదే నిదర్శనంగా నిలిచిందని టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే మాజీ సీఎం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని ఆరోపించారు. దీనికోసం ప్రాణహిత - చేవెళ్ల లిఫ్ట్ స్కీమ్ ను రీడిజైన్ చేశారని మండిపడ్డారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి తక్కువ ఖర్చుతో నీటిని తెచ్చుకునే మార్గం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం దానిని ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టిందని చెప్పారు. దీని స్థానంలో గోదావరి - కృష్ణా లింక్ ప్రాజెక్టును కేసీఆర్ తెరపైకి తెచ్చారని విమర్శించారు. కేసీఆర్ మూడోసారి గెలిస్తే రెండు ప్రధాన నదుల కింద ఆయకట్టు ధ్వంసమయ్యేదని, రైతులు ఆగమయ్యేవారని చెప్పారు. కొంతమంది కాంట్రాక్టర్లు, కొన్ని పైపుల కంపెనీలు మాత్రమే బాగుపడేవని తెలిపారు. అయితే, ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి తెలంగాణను ఆ ప్రమాదం నుంచి తప్పించారని ప్రశంసించారు.

### ఇంజినీర్స్ ఫోరం ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

కాళేశ్వరం లోపాలపై తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. కాళేశ్వరంలోని లోపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని చెప్పారు. ఈ ప్రమాదాలను ముందే ఊహించి ఇంజనీర్లు హెచ్చరించినా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం రికార్డుల కోసమే పనిచేసింది తప్ప ప్రాజెక్టులు పది కాలాలు మన్నికగా ఉండాలనే ఆలోచన చేయలేదన్నారు. రైతులకు దీర్ఘకాలం పాటు ఉపయోగపడాలనే లక్ష్యం, చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లోపించిందని విమర్శించారు.

# దక్షిణ కొరియా వార్తలను ఖండించిన కిమ్ జోంగ్ ఉన్ సోదరి



ప్యొంగ్యాంగ్ : తమ సరిహద్దుకు సమీపంలో ఫిరంగి కాల్పులు జరిపారన్న దక్షిణ కొరియా వార్తలను ఉత్తర కొరియా ఖండించింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి ఈ వార్తలను తోసిపుచ్చారు. తమ సైన్యం ఆ ప్రాంతంలో ఒక్క షెల్‌ను కూడా కాల్చలేదని కిమ్ యో జోంగ్ అధికారిక ప్రకటనలో తెలిపారు. తమ సైన్యం 60 సార్లు కాల్పుల శబ్దాన్ని అనుకరించేలా పేలుడు పదార్థాలను పేల్చిందని, దక్షిణ కొరియా సైన్యం ప్రతిస్పందనను వీక్షించిందని పేర్కొన్నారు. తాము ఊహించిన విధంగానే ఫలితం వచ్చిందని ఆమె అన్నారు. పేలుడు శబ్దాలను దక్షిణ కొరియా ఫిరంగి కాల్పులుగా తప్పుగా అంచనావేశారు. తాము రెచ్చగొట్టామని, అసత్యవాదన చేశారని అన్నారు. భవిష్యత్తులో ఉత్తర కొరియాలో ఆకాశంలో ఉరుముల మెరుపుల శబ్దాన్ని కూడా కాల్పులగానే తప్పుగా అంచనా వేస్తుందని మండిపడ్డారు. యోన్‌ప్యోంగ్ ద్వీపం సమీపంలో ఉత్తర కొరియా దళాలు 60కి పైగా ఫిరంగి రౌండ్‌లను ప్రయోగించినట్లు శనివారం దక్షిణ కొరియా ప్రకటించింది. 2018 ఒప్పందం ప్రకారం ప్రకటించిన బఫర్ జోన్‌లోనే షెల్స్ పడ్డాయని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ప్రకటించారు. ఆ ముందు రోజు ఇరు దేశాలు వివాదాస్పద సముద్రసరిహద్దు సమీపంలోని అదే ప్రాంతంలో ప్రత్యక్షంగా సైనిక విన్యాసాలను ప్రదర్శించిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయిల్ మారణకాండ

- ఖాన్ యూనిస్‌లో ఇంటిపై దాడి : 22మంది పాలస్తీనియన్ల మృతి
- ప్రధాన బాధితులు చిన్నారులేనన్న యునిసెఫ్
- ఇజ్రాయిల్ ఎయిర్‌బేస్ లక్ష్యంగా హిజ్బుల్లా రాకెట్ దాడులు



చిన్నారుల మృతదేహాలను చూపుతున్న పాలస్తీనా వాసులు

**గాజా :** ఖాన్ యూనిస్ నగరంలోని ఇంటిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడిలో 22మంది పాలస్తీనియన్లు మరణించారు. ఈ నగరం సురక్షిత ప్రాంతమనుకుని ఇక్కడకు తమ కుటుంబం తరలివచ్చిందని, కానీ ఇక్కడ శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో తాను మినహా మిగిలిన కుటుంబ సభ్యులంతా మరణించారని 11 ఏళ్ల బాలుడు ఏడుస్తూ మీడియాకు తెలిపాడు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇజ్రాయిల్ బలగాలు దాడులు కొనసాగిస్తున్నాయి. అనేకచోట్ల పాలస్తీనియన్ల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోందని వార్తలందుతున్నాయి. గాజా ప్రాంతం పాలస్తీనియన్లకు మృత్యుకుహరంలా మారిందని ఐక్యరాజ్య సమితి మానవతా కార్యకలాపాల విభాగం చీఫ్ వ్యాఖ్యానించారు. హమస్ డిప్యూటీ నేత అల్ ఆరౌరి మృతికి కారణమైన ఇజ్రాయిల్ దాడిపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో లెబనాన్ అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది.

గాజాలో పౌరులపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే ముగించాలని పాలస్తీనా స్వతంత్ర మానవ హక్కుల కేంద్రానికి చెందిన న్యాయవాది బహజత్ అల్ హెలో విజ్ఞప్తి చేశారు. రాఫా నగరం నుంచి ఆయన మాట్లాడుతూ పాలస్తీనియన్లుగా అత్యంత క్లిష్టమైన, బాధాకరమైన పరిస్థితుల్లో జీవిస్తున్నామన్నారు. 20లక్షల మందికి పైగా ప్రజలు బందీలుగా వున్నారని అన్నారు. ఇజ్రాయిలీ బలగాల విచక్షణారహిత దాడులతో రోజూ చావు అంచుల వరకు వెళుతున్నామని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం నోరెత్తకుండా మౌనం పాటించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్‌ను జవాబుదారీ చేసేలా ఒక్క చర్య కూడా తీసుకోవడంలో యావత్ ప్రపంచ దేశాలు విఫలమయ్యాయని అన్నారు.

గాజాలో చిన్నారులందరూ తీవ్రమైన పోషకాహార లోపానికి గురవుతున్నారని, తీవ్ర స్థాయిలో భయకంపితులవుతున్నారని యునిసెఫ్ పేర్కొంది. ప్రస్తుతం నెలకొన్న మానవతా సంక్షోభంలో ప్రధాన బాధితులు చిన్నారులేనని యునిసెఫ్ ప్రతినిధి టెస్ ఇన్‌గ్రామ్ వ్యాఖ్యానించారు.

హమస్ నేతను హత్య చేయడానికి ప్రతిస్పందనగా హిజ్బుల్లా రాకెట్ దాడులకు పాల్పడింది. మెరాన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు పాల్పడినట్లు హిజ్బుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 62 రాకెట్లతో ఇజ్రాయిల్ మిలటరీకి కీలకమైన పోస్టును లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగినట్లు ఆ ప్రకటన పేర్కొంది. ఉత్తర ఇజ్రాయిల్‌వ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో వైమానిక దాడులను సూచిస్తూ సైరన్లు మోగాయి.



ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గాలంట్, మంత్రి బెనీగాంజ్

# ఇజ్రాయిల్ నేతృత్వంలో గాజా పాలనా పగ్గాలు

### ఇజ్రాయిల్ రక్షణ మంత్రి

**టెల్ అవీవ్ :** గాజా ప్రాంతంపై బాంబు దాడులను ముగించిన తర్వాత ఆ ప్రాంతంలో ఏం చేయాలనే ప్రణాళికలను ఇజ్రాయిల్ వెల్లడించింది. 'విజన్ ఫర్ ఫేజ్ త్రీ' పేరుతో రక్షణ మంత్రి యోవ్ గాలంట్ పంచుకున్న పత్రంలో ఈ వివరాలు వున్నాయి. ఈ ప్రణాళికల వివరాలను ఈ వారంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధ కేబినెట్‌కు అందజేశారు. గాజా స్ట్రిప్ పౌర పాలనా యంత్రాంగాన్ని ఇజ్రాయిల్ మార్గనిర్దేశకత్వంలో పనిచేసే పాలస్తీనా సంస్థకు అందజేయనున్నట్లు ఆ ప్రణాళిక పేర్కొంది. రోజువారీ పాలనా వ్యవహారాలను ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. భద్రతా నియంత్రణ ఇజ్రాయిల్ అదుపులో వుంటుంది.

అవసరమైనంత కాలమూ గాజా దక్షిణ ప్రాంతంలో హమాస్‌తో పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉత్తర గాజాలో స్థాయి తగ్గించిన 'కొత్త పోరాట విధానానికి' ఇజ్రాయిల్ బలగాలు ఏ విధంగా మారతాయో గాలంట్ ఆ ప్రణాళికలో వివరించారు. గాజాలో చర్యలు తీసుకునే హక్కును ఇజ్రాయిల్ అట్టిపెట్టుకుంటుంది. అంటే తమకు ఇష్టమైనపుడల్లా బలగాలు వచ్చి వెళ్లే వీలు వుంటుంది.

పాలస్తీనా అథారిటీ ప్రధాని మహ్మద్ షటయె మాట్లాడుతూ, అంతిమంగా ఏర్పాటు చేసే ఏ అమరిక అయినా కూడా 'మొత్తంగా పాలస్తీనాకు రాజకీయ పరిష్కారం అందించేలా వుండాలి' తప్పితే కేవలం గాజాకు పరిష్కారం అందించేలా వుండరాదని స్పష్టం చేశారు. వెస్ట్ బ్యాంక్ నుండి రాజకీయంగా గాజాను వేరు చేయాలని ఇజ్రాయిల్ భావిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. గాజాను అతి త్వరలోనే వీడి ఇజ్రాయిల్ వెళుతుందని తాను భావించడం లేదన్నారు. ఇజ్రాయిల్ ఆక్రమిత ఆర్మీ నేతృత్వంలో తన స్వంత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఇజ్రాయిల్ భావిస్తోందన్నారు. గాజాలో యుద్ధానంతరం చేపట్టే చర్యలు, ప్రణాళికలను వెల్లడించాల్సిందిగా అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయిల్ వెల్లడించకుండా మొండికేస్తోంది.

